1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

బతికుండగానే చనిపోయినట్లు సర్టిఫికెట్...

- పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ
- బీమా డబ్బుల కోసం యత్నం



నవతెలంగాణ-గండీడ్

బీమా సొమ్మును పొందడానికి బతికుండగానే చనిపోయినట్లు తప్పుడు డెత్ సర్టిఫికెట్ సృష్టించి పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన ఘటన మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో బీమా డబ్బుల క్లైమ్ కోసం బ్యాంకుకు వెళ్ళాడు.బ్యాంక్ అధికారులకు అనుమానం వచ్చి విచారణ చేయగా అసలు విషయం బయటపడింది.దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్‌ను వివరణ కోరగా వ్యక్తి బతికే ఉన్నాడని,సర్టిఫికెట్ తాను ఇవ్వలేదని తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని తెలిపాడు.

యువత దేశం కోసం పాటుపడాలి: పీయూ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



యువత దేశ సమగ్ర అభివృద్ధి సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ జి ఎన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పాలమూరు యూనివర్సిటీలోని లైబ్రరీ ఆడిటోరియంలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల శాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ 2025 నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన దేశం రెండు వందల నలభై ఏడు నాటికి ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడాలంటే యువత తమ లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు. యూనివర్సిటీ రిజిస్టర్ డాక్టర్ చెన్నప్ప మాట్లాడుతూ దేశ అభివృద్ధి అయిన గ్రామీణ అభివృద్ధి అయినా అది యువతకే సాధ్యం అవుతుందన్నారు. అనంతరం వివిధ పోటీలలో కళారూపాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గ సమావేశం

గండీడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. లాంగ్ టర్మ్ లోన్స్ రికవరీ,క్రాప్ లోన్ రెన్యువల్,లాంగ్ టర్మ్ లోన్స్ వసూలు చేయడానికి లీగల్ నోటీసులు ఇవ్వాలని తీర్మానించారు.కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్ గౌడ్,జంగళ్ళ వెంకట్, దశరథ్ గౌడ్,రాంరెడ్డి,చంద్రయ్య,బాలస్వామి,నర్సమ్మ, మమత ప్రదీప్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, సీఈవో ఆశన్న,ఖాజా పాషా,డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ వెంకటయ్య,సూపర్ వైజర్ అలీవేలు శ్రీహరి,రైతులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా సామాజిక తనిఖీ

- పనులు చేయకుండా చేసినట్లు ఎంబి రికార్డులు
- ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకోని అధికారులు

నవతెలంగాణ- బాలానగర్



కూలీలకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం కింద పనులు కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తే దాన్ని అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆసరాగా చేసుకుని పనులు చేయకుండా చేసినట్లు రిపోర్ట్ లు తయారు చేసినట్లు సామాజిక తనిఖీలు తెలిసింది. మంగళవారం బాలానగర్ మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరం ఆవరణలో బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 15 విడుదలుగా జరిగిన ఈ సామాజికతానికి మొక్కుబడిగా సాగుతుందని పలువురు ఆరోపించారు. నాటి నుండి నేటి వరకు ఏ ఫీల్డ్ అసిస్టెంట్ పైన ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. పనులు చేయకుండా చేసి నట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు సృష్టించడంతో టెక్నికల్ సిబ్బందికి బయటపడింది టెక్నికల్ సిబ్బంది ఒక్కొక్క గ్రామంలో పనుల పైన విచారించగా అసలు మేము ఉపాధ్యాయుని పనులే చేయలేదన్నారు.ఉపాధి హామీ పథకంలో ఇప్పటివరకు ఏపీ అసిస్టెంట్‌ను పై చర్యలు తీసుకోలేదన్నారు.ఉపాధి హామీ పథకము గ్రామ కార్యదర్శులకు సంబంధం లేకపోయినాప్పటికీ గ్రామ కార్యదర్శులను కూడా సామాజిక తనిఖీలు తనిఖీకి ఆహ్వానించారు.ఈ సమావేశంలో మహబూబ్‌నగర్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

కేఐఓ ఆలిండియా కరాటే చాంపియన్ షిప్‌కు దామోదర్ ఎంపిక

నవతెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లా కేంద్రానికి జీకే మాస్టర్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థి దామోదర్ ఈనెల 26 నుంచి 29 వరకు హైదరాబాద్ లోని గచ్చిబౌలీ స్టేడియంలో జరిగే కేఐఓ (కియో) ఆలిండియా కరాటే చాంపియన్‌సిప్ కు ఎంపికైనట్లు జీకే మాస్టర్ షోటోకాన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ మాస్టర్ శివకుమార్ తెలిపారు.ఇటీవలే హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సెలక్షన్స్ లో దామోదర్ 21 ఏళ్ల విభా గంలో కటాస్ లో మెరుగైన ప్రతిభ కనబరిచి ప్రథమస్థానంలో నిలవడంతో పాటు ఆలిండియా కరాటే పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.దామోదర్ గత కొన్నేళ్ల నుంచి జిల్లా కేంద్రం మెట్టగడ్డ డైట్ కళాశాల మైదానంలో కరాటేలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు.దామోదర్ ఆలిండియా కరాటే పోటీలకు ఎంపికకావడంపై జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ చీఫ్ జి. క్రిష్ణయ్య, ఎగ్జామినర్ ఎస్.రవికుమార్,సీనియర్ మాస్టర్లు ఇలియాజ్ బిన్ సిద్దిఖీ, భీమసేన్ రావు హర్షం వ్యక్తం చేశారు.కరాటే పోటీల్లో పతకం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కరాటే మాస్టర్ శివకుమార్ ను అభినందించారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- బీసీల 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం
- ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్

మహబూబ్‌నగర్ : కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదిం చిందని కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్ అన్నారు. అసెంబ్లీలో బీసీల 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడంపై కాంగ్రెస్ ఓబీసీసెల్ పట్టణ అధ్యక్షులు బండి మల్లేష్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యేల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్ర మంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, నాయకులు అజ్మత్ అలీ, పాతూరు కుమార్, అనంతయ్య, ఆనంద్ గౌడ్, నర్సింలు, శ్రీను, పార్వతి సుజిత్ యాదవ్, శేఖర్, శ్రీనివాసులు, రాణి, ముత్యాల సత్యం, రాఘవేందర్. రాజు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్య

జడ్చర్ల : జడ్చర్ల పట్టణం కావేరమ్మపేట కూరగాయల మార్కెట్ కు ఎదురుగా రోడ్డు ప్రక్కన సుమారు 40-45 సంవత్సరాల మధ్య వయసు గల ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి హత్య కు గురై చనిపోయి ఉన్నాడు. మృతుని శరీరముపై తెలుపు రంగు డబ్బాల నీలం రంగు హాఫ్ షర్ట్, మెరున్ కలర్ ఫుల్ డ్రాయర్ కలవు. మెడలో రుద్రాక్షం కలిగిన కాషాయం దండ, నడుముకు నాలుగు వరుసల ఎర్రని మొలతాడు ఉండి అట్టి మొలతాడుకు ఒక గజ్జ, తాయత్తు, ఒక రూపాయి కాయిన్ ఉన్నవి. గుర్తుతెలియని మృతుని వివరాలు తెలిసినవారు ఎవరైనా జడ్చర్ల పట్టణ సీఐకి తెలుపగలరు. 8712659314, 8712659343 సంప్రదించాలని తెలిపారు.

ఉపాధి కూలీలకు 100శాతం పనులు కల్పించాలి.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు వందశాతం పనులు కల్పించాలి అని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు, మంగళవారం నవాబ్‌పేట మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వన నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కలను పరిశీలించారు కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్స్ పంపిణీ చేశారు.గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లోని మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు పంచాయతీ రికార్డులను అప్డేట్ చేయాలని,టాక్స్ కలెక్షన్స్ ఎల్ఆర్ఎస్ కట్టుకునేందుకు 25%రాయితీపై అవగాహన కల్పించాలని అన్నారు,తదితర అంశాలపై పలు సలహాలు సూచనలు చేశారు.గ్రామలలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుశ్మ భారతి ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుల ముందస్తు అరెస్ట్

మహబూబ్‌నగర్ డెస్క్ : ఉస్మానియా యూనివర్సిటీ భూములను అమ్మకాలు చేపడతామన్న ప్రభుత్వ విధానాలను ఖండించారు.విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడంపై అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన రాష్ట్ర బీఆర్ఎస్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ పిలుపు మేరకు నవాబుపేట్ బీఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు వెళ్తున్నట్టు సమాచారం అందుకున్న నవాబుపేట్ పోలీసులు ఉదయం కాకముందే బీఆర్ఎస్ విద్యార్థి సంఘం నవాబుపేట్ సభ్యుల ఇంటి దగ్గర నుంచి ముందస్తుగా బీఆర్ఎస్ విద్యార్థి సంఘం జడ్చర్ల అసెంబ్లీ నియోజవర్గం జనరల్ సెక్రెటరీ ఫైజుల్లషరీఫ్ ,బీఆర్ఎస్ విద్యార్థి సంఘం మండల్ ప్రెసిడెంట్ మహేష్ ,మండల జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్ లను నవాబుపేట్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు

బడ్జెట్‌పై సామాన్యుల ఆశలు

- ప్రాజెక్టుల కోసం కెటాయింపులు జరిగేనా
- హామీల అమలుపై పేదలు ఎదురుచూపులు
- ఇచ్చిన హామీల అమలు జరిగేలా బడ్జెట్ ఉండాలి ప్రధాన రాజకీయ పార్టీలు



నేడు రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.బడ్జెట్ పేదలకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేవిదంగా ఉండాలని పలు పార్టీలు రాజకీయ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పెండింగ్ ప్రాజెక్టుల అమలు కోసం పూర్తి చేయడానికి బడ్జెట్‌లో నిధులు కెటాయించే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో పాలమూరు రంగారెడ్డితో పాటు పాలమూరు యూనివర్సిటీకి అధిక నిధులు ఇచ్చి ఉన్నత విద్యను సామాన్యులకు అందుబాటులో తీసుక రావాలని జిల్లా వాసులు కోరుతున్నారు. ఆదిశగా బడ్జెట్‌లో నిధులు కేటాయించి జిల్లా అభివృద్ధికి దోహదం చేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘుల వారు కోరుతున్నారు.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉద్దండాపూర్ రిజర్వాయరుకు నిధులు కెటాయించి పూర్తి చేయాలి



నేడు ఆర్థిక శాఖామంత్రి ప్రవేశపెట్టే బడ్జెట్ పేదల అభివృద్ధికి దోహద పడేలా ఉండాలి. ముఖ్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో బాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయరును పూర్తి చేయాలి. ఉద్దండాపూర్, ఉల్లూరు గ్రామ నిర్వాసితులకు నష్ట పరిహారం అందజేసి గ్రామాలను షిఫ్ట చేయాలి.అందుకు బడ్జెట్‌లో తగిన నిధులు కెటాయించాలి.పాలమూరు యూనివర్సి టీలో ఉన్న అన్ని విభాగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి ఉన్నత విద్య సజావుగా జరిగేలా చూడాలి. ఇంజనీరింగ్, లా కళాశాలకు అధిక నిధులు వచ్చేలా చూడాలి.

ఎ. రాములు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి



తెలంగాణలో ఆర్భాటంగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి. ముఖ్యంగా జిల్లాలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగిన నిధులు కెటాయించాలి. పాలమూరు రంగారెడ్డితో పాటు ప్రమధంలో చిక్కుకున్న ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయడానికి తగిన నిధులు కెటాయించాలి.ఆ దిశగా ప్రభుత్వం నిధులు కెటాయించి పనులు పూర్తి చేయాలి.

జక్కా రఘునందన్‌రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్, మహబూబ్‌నగర్

ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయాలి



ఎన్నికలకు ముందు ఎన్నో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను మరిచిపోయింది. ముఖ్యంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యింది.బీఆర్ఎస్ పాలన పేద ప్రజలకు బరోసా ఉండేది.ముఖ్యంగా రైతు బరోసా కళ్యాణలక్ష్మి, రుణమాఫి వంటి పథకం ఏదైనా ప్రజలకు చేరువగా ఉండేది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి.

ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, దేవరకద్ర

బడ్జెట్ సైతం పారదర్శకంగా ఉంటుంది



మేము పారదర్శకంగా పాలన అందిస్తున్నాం. అందుకే మాకు అధికారాన్ని అప్పజెప్పారు.ఇచ్చిన హామీలను ఒక్కోకటి అమలు చేస్తూ... ప్రజల మన్ననలను పొందుతున్నాం. ముఖ్యంగా గత ప్రభుత్వం నియంత్రుత్వ విధా నాలతో ప్రజలకు దూరం అయితే మా ప్రభుత్వం ప్రజాపాలనతో ప్రజలకు దగ్గర అవుతున్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా... మేము ప్రజల ఆశలు వమ్ము చేయబోం. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని నేడు సంక్షేమ పథకాల అమలులో నెంబర్‌వన్‌గా నిలబెడుతున్నాం. అందుకే ప్రజలు మావెంట ఉన్నారు.

యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ,ఎమ్మెల్యే మహబూబ్‌నగర్

ఇచ్చిన హామీలను అమలు ప్రతిబింబించేలా బడ్జెట్ ఉంటుంది



19న ప్రవేశపెట్టే బడ్జెట్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే విదంగా ఉంటుంది.ముఖ్యంగా ఆరుగ్యారంటీలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్త శుద్దితో ఉంది. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రుణమాఫి, రైతు బరోసా, ఇందిరమ్మ గ్యాస్, గృహజ్యోతి వంటి పథకాలు అమలు చేసి తమ చిత్త శుద్దిని నిరూపించుకున్నాం. మొన్న సీఎం రేవంత్‌రెడ్డి యువత కోసం మరో పథకాన్ని మొదలు పెట్టారు.

కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కల్వకుర్తి

దివ్యాంగ విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు భవిత సెంటర్లలో ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. మంగళవారం పట్టణంలోని సమగ్ర శిక్ష సమావేశ మందిరంలో నిర్వహించిన దివ్యాంగ విద్యార్థుల కొరకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్ల లో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పిం చాలని అన్నారు ఇక నుండి వారానికి రెండు సార్లు భవిత సెంటర్లలో ఫిజియో థెరపీ సేవలు అందిస్తామని దీనిని కూడా విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయో గించు కోవాలని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలో కూడా తక్కువ కాదని వారికి ప్రత్యేకమైనటువంటి నైపుణ్యాలు పుట్టుకతోనే వస్తాయని వారిలో గల సృజనాత్మకతను నైపుణ్యాలను గుర్తించి వెలికి తీస్తే వారు చాలా ప్రతిభావంతులుగా మారుతారని తెలిపారు. అంగ వైకల్యం కలిగిన ఎంతోమంది వారి యొక్క వైకల్యాన్ని జయించి జీవితంలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కావున ఈ యొక్క శిబిరానికి వచ్చిన విద్యార్థులు అందరూ కూడా వారికి గల నైపుణ్యాలను గుర్తిరిగి వారికి జీవితంలో సరైన శిక్షణ ఇస్తే వారు కూడా మంచి స్థానంలోకి వెళతారని ఈ సందర్భంగా ఐఆర్పి లకు కలెక్టర్ సూచించారు. గత ఆగస్టులో నిర్వహించిన అసెస్మెంట్ క్యాంపులో నుంచి 183 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సుమారు 16 లక్షల రూపాయల విలువైన సహాయ ఉపకరణాలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు .జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్టైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నామని, భవితా సెంటర్లలో వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎం.ఓ దుంకుడు శ్రీనివాస్ మహబూబ్ నగర్ అర్బన్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ సింగ్, ఐఆర్పిలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలన్న తీర్పును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి : సీఐటీయూ





నవతెలంగాణ -మహబూబ్‌నగర్

ఎన్నో పోరాటాల ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలన్న తీర్పును కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రెండు రోజుల 48 గంటల ధర్నాను విరమించారు.ఈ ధర్నాకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు హాజరై మద్దతుగా ప్రసంగిస్తూ అంగన్వాడీల పోరాటానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న అంగన్వాడీల పై ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని, నూతన విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు పరచరాదని, పీఎం శ్రీ మొబైల్ సెంటర్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ,కమర్‌ఆలీ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలన్నారు. గ్రాటిటీ, పెన్షన్ ఇవ్వాలని తీర్పులు ఇచ్చిన, కేంద్ర బిజెపి ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనాల ప్రకారం 26,000 చెల్లించాలని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. కానీ కార్పొరేట్ల మోడీ కార్మికులకు అమలు చేయడానికి ముందుకు రావడం లేదని తీవ్రంగా ధ్వజమెత్తారు. సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్లు తెచ్చి పోరాటాలు నిర్వీరియ పరచడానికి మోడీ గవర్నమెంట్ ప్రయత్నిస్తుందని, దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాలన్నారు.అంగన్వాడీలకు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్లు ఇవ్వలని కోరారు.అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సరోజ, గౌసియా,ప్రభావతి,అనురాధ,సత్యమ్మ తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీలపై అధికారుల వేధింపులు ఆపాలని, గ్రామాల్లో పెత్తందారుల వేధింపులు అధికమయ్యాయని. రోజుకి 8 గంటలు కాకుండా 10, 12 గంటలు పని చేయిస్తున్నారని, సంబంధం లేని ఇతర పనులు చెబుతున్నారని పిల్లల ఆలనా పాలన చూడకుండా ఇతర పనులకు డైవర్ట్ చేస్తున్నారని తెలిపారు. బీఎల్ఓ డ్యూటీలు వేసి డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. రెవెన్యూ అధికారుల వేధింపులను ఆపాలని వారు విజ్ఞప్తి చేశారు.కవిత ,నర్సమ్మ, యాదమ్మ ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

జులపల్లి అటవీ సెక్షన్ అధికారి పై సస్పెన్షన్ వేటు

- గుట్టు చప్పుడు కాకుండా అక్రమ కలప రవాణా
- లక్షల విలువ చేసే కలప అమ్మకం
- కథనాలపై స్పందించిన అధికారులు
- ఉత్తర్వులు జారీ చేసిన కంజర్వే టర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారి



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ రేంజ్ పరిధిలో జూలపల్లి అటవీ సెక్షన్ అధికారి పై సస్పెన్షన్ వేటు పడింది.జూలపల్లి,కొండాపూర్ అటవీలో లక్షల రూపా యలు కలప అక్రమ రవాణా నవతెలంగాణలో వరుస కథనాలపై జిల్లా అధి కారులు స్పందించారు.విచారణ జరిపి మంగళ వారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గత ఐదారు రోజుల నుండి పూర్తిస్థాయి విచారణ చేపట్టి డిఎఫ్ఓకు సోమవారం అందజేసినట్లు.దీనిపై అటవీశాఖ జిల్లా అధికారులు జూలపల్లి సెక్షన్ అధికారిపై సస్పెన్షన్ వేటు వేశారని మహమ్మదాబాద్ రేంజ్ అధికారి అబ్దుల్ హై తెలిపారు.

చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: కలెక్టర్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



శిశుగృహలో ఉన్న చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మంగళవారం హైదరాబాద్‌కి చెందిన ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం, జీజీహెచ్ డాక్టర్లు, ఆర్బీఎస్కె వైద్యులలచే ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు శిశుగృహ చిన్నారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు ఇంటి వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.శిశుగృహలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు కావాల్సిన వైద్య సహాయం అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే జీజీహెచ్ హాస్పిటల్ చిన్న పిల్లల వైద్యులచే రెగ్యులర్ చెకప్ చేయించి పర్యవేక్షణ పెంచామన్నారు. ఫిజియోథెరఫితో పాటు ఇతర వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.పోలేటి తేజా ప్రతాప్ ఆధ్వర్యంలోని ఫెర్నాండేజ్ ఫౌండేషన్ మెడికల్ టీం ప్రతి ఒక్క చిన్నారి ఆరోగ్య వివరాలు సేకరించి వారికి సంపూర్ణ ఆరోగ్యం అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ సంపత్ కుమార్ సింగ్, సీడీపీఓలు శైలశ్రీ,రాధిక,ఏసీడీపీఓ,వెంకటమ్మ,డీసీపిఓ నర్మద,అన్నారు.

బీసీల సంక్షేమాన్ని విస్మరించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

- టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్



బీసీల సంక్షేమాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విస్మరిం చిందని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రూ.20,69,588 కోట్ల బడ్జెట్లో బీసీల సంక్షేమం కోసం కేవలం 2శాతం అనగా కేటాయించిన రూ.41,484 కోట్లలో ఖర్చు చేసింది రూ.25,419 కోట్లు మాత్రమేనని విమర్శించారు. రూ.100లో 2 రూపాయల 22 పైసలు ఖర్చు చేశారన్నారు. మొత్తం బడ్జెట్లో పదేళ్లలో రైతుబంధు, ఇతర పథకాలకు సంబంధించి రూ.81.668 కోట్లు కేటాయించి తమ పాలనలో 3.95 శాతం ఖర్చు చేశారని అన్నారు. దీనిబట్టి బీసీల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందన్నారు. ఎంబీసీలకు సంబంధించి బీసీ కులాల కార్పొరేషన్కు రూ.3850 కోట్లు కేటాయించి ఖర్చు చేసింది రూ.20 కోట్లు మాత్రమేనని ఎద్దేవాచేశారు. ఇదే తరహాలో అన్ని కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చు చేసింది నామమాత్రమేనని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో బీసీలకు స్వర్ణయుగమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు.కులగణన సర్వేను తప్పు అని కేటీఆర్ అనడం సరికాదన్నారు. వెంటనే ఆయన సర్వే చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ బిల్లుకు రాహుల్ గాంధీ నేతృత్వంలో పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, అజ్మత్‌అలీ, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతోనే రాజీవ్ యువ వికాస పథకం

- యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్

నవతెలంగాణ -మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించిందని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్ తెలిపారు. సోమవారం తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సీఎం రేవంత్ రెడ్డి గారు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని అనిల్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకంతో నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందన్నారు.ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేయనుందని పేర్కొన్నారు.ఒక్కో లబ్దిదారుడికి 4 లక్షల వరకు రైతుతో రుణం మంజూరు చేస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డి అభివృద్ధితో పాటు అన్ని సంక్షేమ పథకాలు రెండు కళ్ళల్లాగా అమలు చేస్తూ ,అన్ని ప్రాంతాలను అన్ని వర్గా లకు న్యాయం చేస్తున్నాడని తెలిపారు.రాజీవ్ వికాస పథకంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నిండడం ఖాయమని తెలిపారు.

కొనసాగుతున్న ఎమార్పీఎస్ ధర్నా

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం కేంద్రంలో నిరసన రిలే నిరాహార దీక్ష ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుతో ఎస్సీలలో ఏబీసీడీలుగా వర్గీకరణ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్1,గ్రూప్2,గ్రూప్3 ఫలితాలు నిలుపుదల చేసి ఎస్సీ వర్గీకరణ ద్వారానే నియామకాలు చేపట్టాలన్నారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు చేపడుతున్నారు.వీరికి సంఘీభావంగారాష్ట్ర గిరిజన నాయకుడు జరుపుల లక్ష్మణ్ నాయక్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పసుపుల శేఖర్ ఉన్నారు.

రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగులకు ఉపాధి.

- కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడు నీలకంఠం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి నవాబ్ పేట్ మండల యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని మండల యువత కాంగ్రెస్ అధ్యక్షుడు గున్నాల నీలకంఠం అన్నారు. గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురి అయిన నిరుద్యోగులకు ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాల్ని పెంపొందించడం కోసం సబ్సిడీతో లోన్ అందించడం హర్షించదగ్గ విషయం దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇన్చార్జిలకు బీసీ కమిషన్ చైర్మన్ ఎస్సీ కమిషన్ చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలి అని అన్నారు .

అంగన్వాడీ భవనాన్ని పరిశీలన

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నవాబ్‌పేట మండల పరిధిలోని యన్మంగండ్ల గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న రుక్కంపల్లిలోని అంగన్వాడి భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని,ప్రమాదకర పరిస్థితిలో భవనం ఉందని ఎంపీడీవో జయరాం నాయక్ పరిశీలించారు. నూతన భవనానికి నిధులు మంజూరు చేసేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి,ఇలాంటి భవనాలలో విద్యార్థులకు ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు. ముందస్తు జాగ్రత్తతో నూతన భవనం ఏర్పాటు చేసేందుకు పై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు సరైన వయసులో సరైన పౌష్టికాహారం అందితేనే చిన్నారుల ఎదుగుదలకు బాలామృతం, గుడ్లు అందజేయాలని సూచించారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల విరాళాన్ని మంగళవారం కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ నేరాల అదుపు, ప్రమాదాలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయన్నారు. దాతలు ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ట్రాక్టర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు బెరికి లక్ష్మణ్, దాది శేఖర్, బండమీది గోవిందు, గడ్డం శేఖర్, మండ్ల నరేష్, గొల్ల రాముడు, బండమీది కురుమన్న, మండ్ల గట్టన్న, గడ్డం చెన్నకేశవులు, ఎండీ. సలీం, ఎర్ర రాముడు, పిట్ట గణేష్, కావలి ఊషన్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

వనపర్తి

బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

నీట మునిగిన భూములకు పరిహారం చెల్లించాలి

- తాసీల్దార్‌కు బాధిత రైతుల వినతి

నవతెలంగాణ- వీపనగండ్ల



చిన్నంబాయి మండల పరిధి లోని పెద్ద దగడ చెరువులో నీట మునిగిన భూములకు నష్టపరిహారం చెల్లించాలంటూ మంగళవారం రైతులు తాసీల్దార్ ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద దగడ చెరువులో తమ భూములు నీట మునగడంతో 25 సంవత్సరాలుగా పంటలు సాగు చేయలేక పోతున్నామని ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

సాగునీరందించి రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు ఎండి.జబ్బార్



లిఫ్టును పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు జబ్బార్

నవతెలంగాణ-మదనాపురం

రైతులు సాగు చేసిన పంటలకు నీరందించి పంటలు ఎండకుండా వారిని ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు ఎండి.జబ్బార్ ప్రభుత్వాన్ని కోరారు. మదనాపురం మండలంలోని కొత్తపల్లి గ్రామాన్ని మంగళవారం సీపీఎం బృందం సందర్శించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో చర్చించి మిగిలిన టీఎంసీల నీటిని జూరాలకు విడుదల చేయించాలన్నారు. అప్పుడే జూరాల ఎడమ కాలువ ద్వారా పంట పొలాలకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ కొత్తపల్లికి జీపీ భవనం ఏర్పాటు చేస్తే గ్రామస్తులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. గ్రామంలో చాలామంది రైతుల పొలాలకు వెళ్లే బాట అస్తవ్యస్తంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపించి రైతుల పొలాలకు బాట సౌకర్యం కల్పించాలన్నారు. కొత్తపల్లిలో ఉన్న కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం ద్వారా నాలుగు గ్రామాల పొలాలకు సాగునీరు అందుతుందన్నారు. వారం లోపల నీటిమట్టం తగ్గే పరిస్థితి నెలకొందన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఒప్పుకున్న నాలుగు టీఎంసీల నీటిని కూడా మళ్లించి రైతులను ఆదుకోవాలన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి పంటలు పండించుకునే రైతులకు భరోసా కల్పించేందుకు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇరిగేషన్ అధికారులు ఏదో మొక్కుబడిగా పర్యవేక్షించి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. కురుమూర్తి ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 3,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందాలంటే తెలంగాణ ప్రభుత్వం కర్ణాటకతో చర్చలు జరిపి నీటిని మళ్లిస్తేనే సాధ్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు అధికారులు రైతాంగంపై దృష్టి సారించి సాగునీటిని అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వెంకట్‌రాములు, మండల నాయకులు వెంకటేష్, చెన్నయ్య, కొత్తపల్లి గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఏఈ సందర్శన

కొత్తపల్లి లిఫ్ట్ కార్యాలయాన్ని సీపీఎం నాయకులు సందర్శించిన విషయం తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈ వర ప్రసాద్ గంట తర్వాత అక్కడికి వచ్చి పరిశీలించారు. సాగునీటి సమస్యలు రాకుండా రైతులకు పుష్కలంగా నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఆయన వెంట కురుమూర్తి దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, లిఫ్ట్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి



మామిడి తోటను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

మామిడి చెట్లు దగ్ధమై నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన రైతులు సంఘన మౌని వెంకటయ్య, పెద్ద శేషన్న, చిన్న శేషన్న, మిద్ది వెంకటయ్యకు చెందిన మామిడి తోటలకు గుర్తుతెలియని వ్యక్తులు విప్పంటించడంతో చెట్లు దగ్ధమయ్యాయి. దగ్ధమైన తోటలను మంగళవారం సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ అయా రైతులకు చెందిన 300 మామిడి చెట్లు, 60 డ్రిప్ పైపులు, ట్రాన్స్ ఫార్మర్‌కు నిప్పంటుకొని సుమారు రూ.50 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. ఉద్యాన శాఖ అధికారులు సంఘటన స్థలాలను పరిశీలించి నష్టం అంచనా వేసి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల పెబ్బేరు మండలం గుమ్మడం , వీపనగండ్ల మండలం గోపల్‌దిన్నె గ్రామంలో గడ్డి వాములు దగ్ధమయ్యాయని నష్టపోయిన రైతులకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఈశ్వర్, వెంకటేశ్వర గౌడ్, బాలస్వామి, రామకృష్ణ, నక్క శ్రీను, రైతులు వెంకటయ్య ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అండర్ డ్రైనేజీ కోసం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు చేయించారన్నారు. రూ.35 లక్షలతో సీసీ రోడ్లు, గ్రామపంచాయతీ బిల్డింగ్‌కు అదనంగా రూ.2 లక్షలు, అంగన్‌వాడీ స్కూలు మెయింటెనెన్స్‌కు రూ.2 లక్షలు మంజూరయ్యాయన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ కింద అద నంగా రూ.10 లక్షల పనుల గురించి సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిపాదనలు పం పినట్లు ఎమ్మెల్యే తెలిపారన్నారు. మేఘారెడ్డి గెలిచిన 16 నెలలోనే గ్రామా నికి ఇచ్చిన మాట తప్పకుండా గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కావలి రాముడు, మహేష్ బాబు, రమేష్ కుమార్, శివకుమార్, గోవిందు కొనింటి, రాముడు, పంచాయతీ సెక్రెటరీ వీరేష్ తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం

- పోలీసులు సీఐటీయూ నాయకుల మధ్య వాగ్వాదం



నవతెలంగాణ- వనపర్తి

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన 48 గంటల దీక్షల అనంత రం మంగళవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు అంగన్వాడీ టీచర్లను అడ్డుకో వడంతో వాగ్వివాదం నెలకొని, తోపులాట చోటు చేసుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మిట్ట మధ్యాహ్నం ఎర్రటి ఎండల్లో అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. పోలీసులు ఏర్పాటు చేసిన భారికేట్లను తొలగించి వెళ్లారు. కలెక్టర్ ఆఫీసులో నుంచి భోజనం విరామానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు రావడానికి ప్రయత్నించినా గేట్లు తెరవకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజు, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. శారద, జిల్లా కార్యదర్శి బి.నారాయణమ్మ మాట్లాడుతూ ఈనెల 17 ,18 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం ముందు భారీ సంఖ్యలో అంగన్‌వాడీలు పాల్గొని ధర్నాచేపట్టారన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో 25 రోజుల సమ్మె చేశామన్నారు. ఆ సందర్భంగా ఇచ్చిన ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని, సమ్మె కాలం వేతనాలు ఇవ్వలేదన్నారు. టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలుచేయలేదన్నారు. ఐసిడిఎస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రతిసారి రెండు లక్షలు టీచర్‌కు లక్ష హెల్పర్లకు ఇస్తామని చెపుతున్నా జీవోలు మాత్రం టీచర్కు లక్ష హెల్పర్ కు 50 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఇది సరైనది కాదని, రెండు లక్షలు టీచర్‌కు హెల్పరకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు వచ్చేది మూడు సంవత్సరాల నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలేనన్నారు. ఎండలు ఇప్పటికే జిల్లాలో 40 డిగ్రీలకు చేరుతుందని, కాబట్టి ప్రభుత్వ పాఠశాలలకు ఇచ్చినట్టుగానే వేసవి సెలవులు మే నెల అంతా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్వాడీలకు కనీస వేతనం రూ.18వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే జీవోలు ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న వచ్చినా ఫిబ్రవరి వేతనాలు రాలేదన్నారు. ప్రతినెలా ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలన్నారు. ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడి సెంటర్లు వెంటనే రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన కేటాయింపులు పెంచాలని కోరుతూ ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు. ఐసిడిఎస్ సేవలను పాత పద్ధతిలోని కొనసాగించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని ,గుజరాత్ హైకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీలను మెయిన్ టీచర్స్‌గా ప్రమోషన్ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 4000 మంది ఉన్నారని వారికి పది నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, హెల్పర్లను నియమించాలని కోరారు. జిల్లాలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 11 సవరించాలని, హెల్పర్లకు కూడా టీచర్లకు సమానంగా 20,000 నిర్ణయించాలని డిమాండ్ చేశారు. బీఎల్‌వో డ్యూటీలు రద్దు చేయాలని, ఐసిడిఎస్‌కు సంబంధం లేని పనులు చేయించరాదని అన్నారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుకు 23 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని, జిల్లా పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.కవిత, జిల్లా నాయకులు రమాదేవి, భాగ్య, నాగేంద్రమ్మ, సంధ్యారాణి, రాణి, సుమతి, శారద, గోవిందమ్మ, సుగుణభాయ్, శాంతాబాయి, రాజేశ్వరి, మహేశ్వరి, విజయ, జయమ్మ, రామచంద్రమ్మ, ఈశ్వరమ్మ, దేవకమ్మ, వెంకటేశ్వరమ్మ, రాధ, వనజ, జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించాలి

- తెలంగాణ వ్య.కా.స. జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఆంజనేయులు

నవతెలంగాణ-పెబ్బేరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పని ప్రదేశాల సందర్శనలో భాగంగా మంగళవారం పెబ్బేరు మండలం గుమ్మడం తండాలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి వార్షిక బడ్జెట్లో కేవలం రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. దేశవ్యాప్త జనాభాలో 44 శాతం మంది వ్యవసాయ కూలీలు ఉన్నా బడ్జెట్లో మాత్రం కేటాయింపులు 0.3శాతమే కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి రూ.32 మాత్రమే కూలివచ్చే విధంగా బడ్జెట్ కేటాయిం చారన్నారు. ఉపాధి కూలి కనీసం రూ.600కు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నా మోదీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అదేవిధంగా 20 సంవత్సరాల క్రితం ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కేటాయించారని ఇప్పటికీ అదే విధానాన్ని కొనసాగించడం సరైంది కాదన్నారు. వ్యవసాయంలో యంత్రాలు, వ్యాపార పంటలు రావడంతో కూలీలకు పని దొరకడంలేదన్నారు. కావున ప్రతి ఉపాధి కూలికి వంద రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి రూ.600 చెల్లిస్తూ 15 రోజులకోసారి పేమెంట్ చెల్లించాలని, మున్సిపాలిటీల్లో కూడా ఉపాధి హామీ పథకం అమలుచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

- వ్య.కా.స. జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎస్.రాజు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీపనులను ఆయన సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గుంటిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.100 నుంచిరూ.120 మాత్రమే వస్తుందని కూలీలకు కనీస కూలి రూ.300 రావడంలేదన్నారు. పని ప్రదేశాల్లో టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీని 150 రోజులకు పెంచుతామని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పినా అమలు కావడం లేదని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం తక్కువ బడ్జెట్ కేటాయిస్తు ఈ సంవత్సరం కేవలం రూ.86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని దేశం మొత్తం ఉపాధి హామీకి రెండు లక్షల అరవై వేల కోట్లు అవసరమన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీని నానాటికి బలహీనపరచాలని ప్రయత్నిస్తుందని ఈ విధానాలు కూలీలు అంత తిప్పి కొట్టాలని కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.800 ఇవ్వాలని సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తాగునీటికి తప్పని తిప్పలు

- నెల రోజులుగా నీటి కోసం ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- రైలు పట్టాలు దాటి పొలాల వద్దకు పరుగు



రైలు పట్టాలు దాటేందుకు ఇబ్బందులు పడుతున్న మహిళలు

నవతెలంగాణ-మదనాపురం

తాగునీటి కోసం తీవ్ర ఇక్కట్లు పడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలోని జంగాల బస్తీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు నెల రోజుల నుండి తాగునీటి సమస్య నెలకొన్నా పట్టించుకునే నాథుడు లేడంటున్నారు. జంగాల బస్తీలో 200 కుటుంబాలు నివసిస్తుండగా కాలనీలో చిన్న వాటర్ ట్యాంకు మాత్రమే ఉండడంతో సరిపడ నీళ్ల అందడం లేదన్నారు. అదే ట్యాం క్‌కు మిషన్ భగీరథ నీటితో పాటు స్థానిక బోరు మోటారు నీరు కలిపి సరఫరా చేస్తుండంతో ఆనీరు తాగి అనారోగ్యం బారిన పడుతున్నమని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీటికి, స్థానిక బోరునీటి కోసం వేరు వేరు ట్యాం కులను ఏర్పాటు చేయాలని కోరు తున్నారు. నెల రోజులుగా తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడు తున్నా మంటున్నారు. తాగునీటి కోసం వృద్ధులు, పిల్లలు సైతం రైలు పట్టాలు దాటి పొలాల్లోని బోరు బావులకు పరుగు తీయాల్సిన పరిస్థితి నెల కొందని ఎప్పుడు ఏప్రమాదం జరుగు తుందోనని కాలనీ వాసులు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కొన్నూరు గ్రామస్తులు కోరుతున్నారు.



ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న కాలనీవాసులు

సమస్యలను పరిష్కరించాలి



అమరచింతలో సమస్యలను తెలుసుకుంటున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు

అమరచింత పట్టణంలోని 5వ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సీపీఎం మండల నాయకులు అజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్య లపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ మాజీ ఎంపీ విఠల్ రావు శంకుస్థాపన చేసిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం అసంపూర్తిగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం కరెంటు వైర్లు నేటికీ అలాగే ఉండడంతో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మాల వీధి నుండి ఎస్సీ కాలనీస్కూల్ మీదుగా ఆటో రాములు ఇంటి వరకు సీసీ రోడ్డు వేయాలని, 1982లొ కాలనీలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లకు హౌసింగ్ అధికారులు రూ.2 లక్షల వరకు ఉన్న మార్టిగేజ్ రుణాలు కట్టాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ నోటీసులను వెంటనే రద్దుచేసి దళితులకు రుణ విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. పార్క్‌లో చెట్లు నాటి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ బుచ్చన్న, భక్తరాజు, రవి, అరుణ్. విజయ్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ -వనపర్తి రూరల్

అభిలాష హెల్పింగ్ అండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అందజేయనున్న ఇంటర్నేషనల్ ఉగాది సేవా స్ఫూర్తి అవార్డ్స్, పవర్ ఆఫ్ ఉమెన్ పురస్కారాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక చైర్‌పర్సన్ డాక్టర్ సరోజనమ్మ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 64 కళల్లో ప్రతిభ కలిగిన స్త్రీ, పురుషులు అవార్డ్స్ కోసం మార్చి 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి ఏప్రిల్ 5న తరుణి బంకెట్ హాల్‌లో అవార్డుల ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 6302908528 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్ట్



కల్వకుర్తిలో..

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహించొ ద్దంటూ ప్రభుత్వం సోమవారం సర్క్యులర్ జారీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ విశ్వ విద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్వీ కల్వ కుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్, రామకృష్ణ, నాగరాజులను కల్వకుర్తి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి బైండ్ ఓవర్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలుపడా నికి వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.



చారకొండలో..

చారకొండ : తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు నిరసనలు, ధర్నాలు, దీక్షలకు మద్దతుగా బీఆర్ఎస్వీ రాష్ట్ర పిలుపుమేరకు ధర్నాలో భాగంగా మంగళవారం బీఆర్ఎస్ నాయకులను ఎస్సై షంషుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల యూత్ ప్రెసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, కల్వకుర్తి మాజీ మార్కెట్ డైరెక్టర్ గుండె యాదగిరి, చారకొండ మాజీ సర్పంచ్ గుండె జంగయ్య గౌడ్, యువ నాయకులు కేశమోని మధు, జెల్ల కృష్ణ, పల్చ ప్రశాంత్, చింతపల్లి మధు తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు : డీఈఓ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈఓ ఏ.రమేష్ కుమార్ తెలిపారు. మార్చి 21 నుంచి పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లాలో పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేశామని డీఈఓ వివరించారు. అందుకోసం పది పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 60 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. 45ఏ క్యాటగిరి సెంటర్లు, 9బీ క్యాటగిరి సెంటర్లు, 6సి క్యాటగిరి సెంటర్లలో కస్టోడియన్ పర్యవేక్షణలో పేపర్లు ఉంటాయన్నారు. పరీక్షల నిర్వహణకు సమర్థవంతమైన ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు విద్యార్థులకు తరగతుల నిర్వహణ ఇప్పటికే పూర్తి చేశామన్నారు. పునశ్చరణ తరగతులు సైతం పూర్తి చేశామని చెప్పారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులను పరీక్షలకు సమాయత్తం చేశామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో పదో తరగతి పరీక్షలకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశాం. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. రోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఈ పరీక్షలు సాగుతాయి. ఎస్ఎస్సీ బోర్డు నుంచి వచ్చిన ప్రశ్న పత్రాలను సంబంధిత పరీక్షా కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచారు. జిల్లాలో పోలీస్ స్టేషన్‌లు, పోస్ట్ ఆఫీస్‌లు అందుబాటులో లేని 6సి గ్రేడ్ కేంద్రాల పేపర్లు సమీప మండలాల్లోని పోలీస్‌స్టేషన్లలో భద్రపరచి పరీక్షల సమయంలో కారు బందోబస్తు మధ్య కస్టోడియన్ అధికారుల సమక్షంలో వాటిని కేంద్రాలకు చేరుస్తారు. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు దాదాపు పూర్తి చేశామని డీఈఓ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది పది పరీక్షలకు 10,598 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వారిలో 10,553 మంది రెగ్యులర్ కాగా, 45 మంది విద్యార్థులు ప్రయివేటున పరీక్షలకు హాజరవుతున్నారు. అందులో 5273 మంది బాలురు, 5325 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పరీక్షలు రాసే విద్యార్థుల హాల్ టిక్కెట్లు నేరుగా డీఈఓ కార్యాలయం నుంచి సంబంధిత పాఠశాలలకు నేరుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే పదో తరగతి హాల్ టిక్కెట్ ఇస్తామని, లేకుంటే పరీక్ష రాయనివ్వబోమంటూ ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఈఓ హెచ్చరించారు. అటువంటి సంఘటనలు ఎక్కడైనా ఉంటే డీఈఓ కార్యాలయానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులెవరైనా ఫిర్యాదు చేయవచ్చు. అలాగే పాఠశాల యాజమాన్యాలతో సంబంధం లేకుండా వెబ్‌సైట్ నుంచి నేరుగా హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 60 పరీక్షా కేంద్రాలకు గాను, 510 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. వారితో పాటు 60మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 62మంది డిపార్ట్‌మెంట్ల అధికారులు, 36 కస్టోడియన్ అధికారులు, 4 టీమ్లతో ప్రత్యేక స్క్వాడ్లను నియమించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రత్యేకంగా 4 టీముల్లో రెవిన్యూ, పోలీస్, విద్యాశాఖల అధికారులతో కూడిన బృందాల పర్యవేక్షణ ఉంటుందని డీఈఓ తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షల సమయానికంటే 30 నిమిషాలు ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, 5 నిమిషాల ఆలస్యాన్ని అనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా సమయాలకు సకాలంలో హాజరయ్యే విధంగా ఆయా రూట్లలో నడిచే బస్సులు ఉదయం 7గంటల నుంచే బస్సులు తిరిగేలా ఆర్టీసీ ఏర్పాటు చేసిందని తెలిపారు.

మనస్థాపంతో మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కొంతకాలంగా తీవ్ర మనస్థాపంతో బాధపడుతున్న బత్తుల లక్ష్మమ్మ(45) అనే మహిళ ఒంటి నిప్పంటించుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మంగళవారం బిజినపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మృతురాలు బత్తుల లక్ష్మమ్మ భర్త రామాంజనేయులు రెండేళ్ళ క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. భర్త చనిపోవడంతో మానసికంగా కృంగిన మృతురాలు తీవ్ర మనస్థాపానికి లోనైంది. దీంతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఒంటికి నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. చుట్టు పక్కల వారు గమనించి మంటలు ఆర్పినా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాని నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు పరమేష్, రవి ఉన్నారు. పెద్ద కొడుకు పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నగేష్ గౌడ్

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్‌లను 42శాతం పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు సింగం నగేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయమని ప్రకటించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎంకు, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లు ఆమోదం తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

సర్వే నెంబర్ 331 లోపల భూమిని కొందరు కబ్జాదారులు భూ కబ్జాకు పాల్పడుతున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం స్థానిక తహసీల్దార్ జేకే.మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి.నాగరాజు, జక్కుల నరసింహ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మండల అభివృద్ధికై ప్రభుత్వ భవనాలకు, కాలేజీలకు, మార్కెట్ యార్డులకు, పలు అభివృద్ధి పనులకు చేసుకోవడానికి వీలుగా ఉంటుందని సర్వే నెంబర్ 331లో ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయించారని, ఆ భూమిని చుట్టుపక్కల ఉన్నవాళ్ల ఆక్రమించుకుంటున్నారని వారు ఆరోపించారు. ఆ భూమిని జిల్లా సర్వేర్‌తో సర్వే చేయించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు.

అక్రమంగా ఇసుక పట్టివేత

- ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు

నవతెలంగాణ - తెలకపల్లి



అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మండల పరిధిలోని నడిగడ్డ గ్రామంలోని దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న ఎస్ఆర్‌ఓ సమాచారం మేరకు తెలకపల్లి రక్షకభట నిలయం కానిస్టేబుల్ బాలకృష్ణ సహాయంతో మండల పరిధిలోని గౌరారం గేటు దగ్గర ఇసుక ఆన్‌లైన్ బుకింగ్ గల వాహనాలను తనిఖీ చేయుచుండగా ఎలాంటి అనుమతి లేని ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 31 టీఏ 6062, ట్రాలీ నెంబర్ టీఎస్ 31 టీఏ 6061 గల ఇసుక ట్రాక్టర్ ఎలాంటి ఆన్‌లైన్ బుకింగ్ లేకుండా రామగిరి సమీపంలో గల నడిగడ్డ దుందుభి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ నాగర్‌కర్నూల్ మండలం మంతటి గ్రామానికి చెందిన వడ్డెమాను నాగులు, ఓనర్ చిక్కొండ్ర నాగయ్యలపై నడిగడ్డ ఎస్ఆర్‌ఓఎం రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనర్హులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వర్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. పెంట్లవెల్లి మండల పరిధిలోని జటప్రోలు గ్రామ ఉపాధి హామీ కూలీలతో సీఐటీయూ నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులకు కాకుండా అనర్హులకు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చిన వారి పేర్లపై సమగ్రంగా విచారణ చేసి భూమిలేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పనిచేసిన కూలీలకు దాదాపు మూడు వారాలు డబ్బులు పెండింగ్‌లో ఉన్నాయని అవి తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలీ రూ.600 ఇవ్వాలని కొలతలు లేకుండా డబ్బులు చెల్లించాలన్నారు. నిరుపేదలకు 200 రోజుల పనిదినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో వేసవి అలవెన్స్ ఇచ్చేవారని, దాన్ని పునరుద్ధరించి కూలీలకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతు, ఉపాధి కూలీలు వెంకటస్వామి, కురుమయ్య, ఇందిరమ్మ, దన్ను భాయు, రామేశ్వరమ్మ, మహమూద్ హసన్, శివ, వంశీ, చింటూ మహిళలు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు
- కలెక్టరేట్‌ను ముట్టడించిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు
- హామీలు అమలు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని 48 గంటల ధర్నాలో భాగంగా మంగళవారం ఉదయం 8గంటలకు పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని నినాదాలు ఇస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు, సీఐటీయూ నాయకులకు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పోలీసులు కలగజేసుకొని సీఐటీయూ నాయకులను, అంగన్వాడీ టీచర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర నూతన ప్రభుత్వం అంగన్వాడీలకు హామీ ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని 48గంటల సమ్మెలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు రూ.18వేలు వేతనం ఇస్తామని, కనీస సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 14 మాసాలవుతున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదన్నారు.

అందులో భాగంగా అంగన్వాడీల మొబైల్ సెంటర్ల పేరుతో నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నదని, దీనివల్ల శిశు మరణాలు పెరిగి బాలింత మరణాలు పెరిగే అవకాశం ఉందన్నారు.అంగన్వాడీల 52ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి సాధించుకున్న రూ.13వేల వేతనాన్ని అవహేళన చేసే విధంగా అధికారులు మాట్లాడుతున్నారని, జీతం ఇస్తున్నామని పేరుతో అంగన్వాడీల పట్ల అధికారులు చిన్నచూపు చూస్తున్నారన్నారు. మరొకవైపు అంగన్వాడీలకు గ్రాటిటీ చెల్లించాలని కోర్టులు తీర్పులిస్తే అమలు చేయని పాలకులు అంగన్వాడీలకు నిధులు తగ్గించి అంగన్వాడీ వ్యవస్థనే విచ్ఛిన్నం చేయడానికి పూనుకున్నదన్నారు.

ఇప్పటికైనా అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం బడ్జెట్‌లో వెంటనే నిధులు పెంచి వారి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, ఐద్వా జిల్లా కార్యదర్శి కే.గీత, డీవై ఎఫ్ఐ జిల్లా నాయకులు నాగపూర్ మధు, జిల్లా అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, ప్రభావతి, రజియా, సుచిత్ర, జయమ్మ, అంజనమ్మ, రంజాన్, బి.సుగుణ, అలివేల, వెంకటమ్మ, భాగ్యమ్మ, విజయలక్ష్మి, యాదమ్మ, కృష్ణవేణి, అనిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

బీసీ బిల్లు చట్టం చేయడం పట్ల హర్షం



నవతెలంగాణ-కల్వకుర్తి

బీసీ బిల్లుకు చట్టం చేయడం పట్ల బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలో కల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం, ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ, సీపీఐ, ఎంఐఎం పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. ఈ బిల్లును స్వాగతిస్తూ చొరవ తీసుకున్న కాంగ్రెస్ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కేవలం బిల్లు తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా అయితే 50శాతం నుంచి రిజర్వేషన్లు ఇస్తున్నారు. దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌తో కలిపి 60శాతం ఉన్నది. ఇప్పుడు బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా 70ఏళ్ల చరిత్రలో బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు తనం తెలంగాణలో కనబడుతుంది. తమిళనాడులో మాదిరిగా బీసీ బిల్లును షెడ్యూల్ 9లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పొందేలా చేసిన బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, ఎంఐఎం పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్, ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్, కానుగుల జంగయ్య, రమేష్ బాబు, భానుచందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : రాష్ట్ర అసెంబ్లీలోని శాసనమండలి, శాసనసభలలో బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదించడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎంతోకాలంగా బీసీ జనాభా ప్రాతిపదికన చట్టసభలలో, స్థానిక సంస్థలలో, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న బీసీ కులాల ప్రజలకు రిజర్వేషన్ బిల్లు పెంపుతో కొంత న్యాయం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్రంలో బీసీల జనాభా 56శాతం ఉందని, అందుకు అనుగుణంగా రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ కులాల నుంచి డిమాండ్ ఉన్న ప్రభుత్వం కనీసం 42శాతం బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని, అసెంబ్లీలో బిల్లు పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంతా ఏకవాక్య తీర్మానంతో పార్లమెంట్ ఆమోదానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసి విజ్ఞప్తి చేయాలని కోరారు. బీసీల రిజర్వేషన్ పెంపుతో బీసీల జీవన స్థితిగతులలో పెను మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇళ్ల స్థలాలను ఇచ్చి పేదలను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరుకున్నది. మండల కేంద్రంలోని సుధాకర్ రైస్‌మిల్ ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రిలే దీక్షలను ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గత సంవత్సరం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సర్వే నెంబరు 22, 27లో గుడిసెలు వేసుకుని దాదాపు 40 రోజుల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించామని, ఆర్డిఓ కార్యాలయం దగ్గర పాదయాత్ర నిర్వహించి ఆర్డిఓకు వినతిపత్రం ఇచ్చామన్నారు. అలాగే మండల కేంద్రంలో ఎమ్మార్వోకు కూడా వినతిపత్రం అందజేశామన్నారు. పేదలందరూ ఇళ్లస్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు కూడా ఇచ్చామని నేటికి ఆ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం 20ఏళ్ల క్రితం కొనుగోలు చేసిన భూమిని నేటికీ ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయలేదు. తక్షణమే ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, తిమ్మస్వామి, ఎల్ల గౌడ్, వెంకటస్వామి, వెంకటమ్మ, గోవిందమ్మ, చిట్టెమ్మ, నాగలక్ష్మి, నాగమ్మ, లక్ష్మీ దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-చారకొండ



మండల కేంద్రంలోని జూపల్లి గ్రామ పరిధిలో, నెమలి గుట్ట తండా ప్రాంతంలోని ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి కోసం నార్య నాయక్ రూ.20వేలు విరాళం ఇచ్చారు. నార్య నాయక్ ఐసీసీసీ డెవలప్‌మెంట్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయన మాట్లాడుతూ ఊరి బాగు కోసం ఏదైన చేయాలని తపన చాలా రోజులగా ఉండేది. ఈ చిన్న సహాయంతో నా సేవా కార్యక్రమాలు ఆగిపోవు. ఇక ముందుపై కూడా ఊరు అభివృద్ధి కోసమైనా, దేవాలయ అభివృద్ధి కోసమైన నా తరపున ఎలాంటి సహాయమైన చేయడానికి ముందుకు వస్తానని హామీ ఇస్తున్నాను. దేవాలయ అభివృద్ధి కోసం మిగతావారు కూడా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.సమావేశంలో మున్నా, అశోక్, శ్రీను, భాష, సైదులు, పవన్, జైపాల్, కె.శ్రీను, పాండు ఉన్నారు.

'ఓయూలో సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి'



మహబూబ్‌నగర్ డెస్క్ : ఉస్మానియా యూనివర్సిటీలో సర్క్యులర్‌ను ఎత్తివేయాలని బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్, బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు బి.శేఖర్, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న పీజీ కళాశాలలో వారు విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు చేయవద్దని చేసిన సర్క్యులర్ అప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వం వెంటనే సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా, విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించకుండా విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని, ప్రభుత్వం విద్యార్థుల గొంతు ఎంత నొక్కితే అంత గట్టిగా గొంతు ఎత్తుతామన్నారు. ధర్నాలు, సభలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని గుర్తు చేశారు. అదేవిధంగా రెగ్యులర్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన నెట్, సెట్, క్వాలిఫై అయిన విద్యార్థులు ఎంతో మంది పీహెచ్‌డీ చేయడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే విశ్వవిద్యాలయాల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు.

ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు





నవతెలంగాణ-వంగూరు

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకి 4 రోజుల క్రితం గుండెపోటు రావడంతో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ స్టార్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా విషయం తెలుసుకొని వంగూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీటీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని మండల కేంద్రంలోని గెల్వలాంబ మాత ఆలయంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం సేవలందిస్తూ ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ గఫూర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నారమోని చంద్రశేఖర్, ఆలయ చైర్మన్ శేఖర్, సైదులు, రమేష్, సురేష్, మల్లేష్, శ్రీను, గెల్వయ్య, ఎల్ల హరినాథ్, దశరథం, అజయ్, కొండల్, రామస్వామి, నందు, శ్రీశైలం, భూషణ్ పాల్గొన్నారు.

చారకొండ : మండల పరిధిలో శిరసనగండ్ల గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆరోగ్యం మెరుగుపడాలని, ఆయురారోగ్యాలతో ప్రజల మధ్యకు రావాలని మృత్యుంజయ, ఆయుష్య హోమం నిర్వహించారు. ఈ మృత్యుంజయ హోమం దేరం లక్ష్మణ్ శర్మ, దేరం ఆనంద శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ నిరంజన్, నారాయణ, నర్సింహారెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత అందరూ దరఖాస్తు చేసుకోవాలి

- కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాజీవ్ యువ వికాసం పథకానికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని యువత అందరూ దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు తెలిపారు. మంగళవారం బిజినపల్లి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులందరూ మార్చి 17 నుంచి దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రకటించిందని, ఈ ప్రక్రియ మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు మీసేవ కేంద్రంలో అప్లై చేసుకోవాల్సిందిగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 5 లక్షల మంది యువకులకు ఒక్కొక్కరికి, అర్హత ప్రకారం రూ.50వేల నుంచి 4లక్షల వరకు, ఒక్కొక్క నియోజకవర్గానికి 4వేల మంది నుంచి 5వేల మంది వరకు యువతీ, యువత అర్హతను బట్టి రూ.50 వేల నుంచి 4 లక్షల చొప్పున రూ. 6వేల కోట్ల విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం జూన్ 2న 5వేల మందికి అందించనున్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ప్రజలని కులాలుగా విభజిస్తూ, కాలయాపన చేస్తూ, బీసీ బంధు పేరు మీద కొన్ని రోజులు, ఎస్సీ బంధు పేరు మీద కొన్ని రోజులు, మైనార్టీ బంధు పేరుమీద కొన్ని రోజులు, గత తొమ్మిదిన్నర సంవత్సరాల కాలం గడిపిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీని విమర్శించడానికి ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 నెలల లోపే ప్రజలను మమేకం చేస్తూ, ప్రజా పాలన అందిస్తున్న మన రేవంత్ రెడ్డికి ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పండ్ల పాష, ఎండి.అంజాద్ మ్యాతరి సత్యం, తదితరులున్నారు.

మిషన్ 95 మెడికల్ క్యాంప్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశం దగ్గర మంగళవారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో మిషన్ 95 మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌పీ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా మ్యాపింగ్ విధానంతో హెచ్ఐవీ ప్రాంత గ్రామాలను గుర్తించి ఆ గ్రామాల్లోని క్లస్టర్ లింక్ వర్క్ ద్వారా హెచ్ఐవీ ఎస్‌టీఐ వంటి సుఖ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు మిషన్ 95 క్యాంపు ఏర్పాటు చేసి 47మందికి హెచ్ఐవీ రక్త పరీక్షలు చేశామన్నారు. అదేవిధంగా హెచ్ఐవీ అనేది ప్రమాదకరమైనది కాదని, ఇది నాలుగు విధానాల ద్వారా సోకుతుందని లైంగిక సంబంధాల ద్వారా ఎక్కువగా హెచ్ఐవీ వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన ఎవరూ భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని ఐసీటీసీ సెంటర్‌ల ద్వారా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకొని పాజిటివ్ ఉన్న వ్యక్తులు ఏఆర్టీ సెంటర్ ద్వారా మందులు పొంది ఈ వ్యాధిని తగ్గించుకోవచ్చని సూచించారు. అదేవిధంగా లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని తెలిపారు. వైఆర్‌జీ కేర్ ఆర్గనైజేషన్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు రూపొందించి సేవలు అందిస్తుందని తెలిపారు. ప్రజలు హెచ్ఐవీ పై అవగాహన కలిగినప్పుడే హెచ్ఐవీ రహిత సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బోనసి రామకృష్ణ, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ, క్లస్టర్ల లింక్ వర్కర్లు శివాని, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- డీఈవో రమేష్ కుమార్



మహబూబ్‌నగర్ డెస్క్ : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఈఓ రమేష్ కుమార్ కోరారు. మంగళవారం కోడేరు కస్తూర్బా పాఠశాలలో అన్యువల్ డే, స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా కోడేరు మండల కేంద్రానికి నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రమేష్ కుమార్, జీసీడీఓ మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ శర్మ, కోడేరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధారాణి, స్పెషల్ ఆఫీసర్ కవిత, కేజీబీవీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. డీఈఓ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు కష్టపడి మంచి పరిజ్ఞానంతో విజ్ఞానంతో పరీక్షలు రాయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని జిల్లాలోని కేజీబీవీలో చదివే విద్యార్థులు అందరూ కూడా ఫస్ట్ క్లాస్‌లో పాస్ కావాలని ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన మండలంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో బాలికలు దృఢ నిశ్చయంతో మంచి మార్కులు వచ్చే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ కార్యాలయ సిబ్బంది బంగారయ్య, నాగేంద్ర, గ్రామ యువకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటికే శ్రీరామునీ తలంబ్రాలు

మహబూబ్‌నగర్ డెస్క్ : శ్రీరామ నవమిని పురస్కరించుకుని భద్రాచలం వెళ్లాలనుకొని వెళ్లలేకపోతున్న భక్తులకు శ్రీ రాముని కల్యాణోత్సవ తలంబ్రాలు కావాలనుకునే వారి కోసం కేవలం రూ.151 చెల్లించినచో ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా ఇంటికే వస్తాయని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.ఉమాశంకర్ గౌడ్ తెలిపారు. శ్రీరామ నవమి పురస్కరించుకుని భద్రాచల రాముడి కల్యాణోత్సవ తలంబ్రాలు కొల్లాపూర్ పట్టణం, పరిసర గ్రామాల ప్రజల కోసం ఆర్టీసీ కార్గో సర్వీస్ ద్వారా ఇంటికే అందజేయున్నట్లుగా డిపో మేనేజర్ తెలిపారు. కొల్లాపూర్ బస్ స్టేషన్‌లోని ఆర్టీసీ కార్గో కౌంటర్‌లో ఈ సౌకర్యాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకై 9154298611 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని డిపో మేనేజర్ తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ



మహబూబ్‌నగర్ డెస్క్ : బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (ఎస్ఎంఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్మీ రిటైర్డ్ బొల్లి ఆదామారాజు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువు కొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్స్, (ఎస్ఎంఆర్) ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్, గోపాలకృష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం

- తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్



పెద్దకొత్తపల్లి : మాదిగ ఉపకులాల చిరకాల కోరిక ఆశయం అయినా ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందడంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రులకు తెలంగాణ దండోరా తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్గీకరణ అనే అంశం చాలా సున్నితమని దరిదాపుగా అన్ని ఉద్యోగ అవకాశాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని, నేటితో అన్యాయం జరిగిన చోటనే న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సభ్యులు చేసిన ఆమోదం చేసినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ వర్గీకరణ అనేది ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకం కాదని కేవలం మాదిగ, మాదిగ ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు అందాలనే ఒకే ఒక కారణమన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
బుధవారం | మార్చి 19, 2025 | www.navatelangana.com

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లకు..
యువత దూరంగా ఉండాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్ లలో బెట్టింగ్ కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందు బాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారన్నారు. ఆన్‌లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్‌లైన్‌లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థ ల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని, తద్వారా జీవితాల్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందన్నారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తా యని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపా దించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని పేర్కొన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్‌కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సా హించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇలాంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబం ధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ



నవతెలంగాణ - నారాయణపేట

వాహనదారులు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ రేవతి సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తాలో పేట పోలీసుల ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మ రంగా మంగళ వారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేవతి, ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండా లని, లేనిచో వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వాహన దారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరిం చాలని సూచించారు. వాహ నానికి సంబంధించిన ఆర్ సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహ నాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుం డా వాహనాలు నడపరాదని, లేనిచో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకోరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీ నారాయణ, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామంలో పల్లె దవాఖాన ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీ .గణేష్ కుమార్, మక్తల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో రామ్‌రెడ్డి లయన్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో నిర్వహి ంచిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపు 85మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 38మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ ఆస్పత్రికి ప్రత్యేక వాహనంలో తరలించారు. గుడి గండ్ల గ్రామప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శిబిరం ఏర్పా టుకు సహకరించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపు ణులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సత్యంగౌడ్, , మోహన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ గుడిగండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందించారు. ఈ శిబిరంలో నాయకులు శ్రీనివాస్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ, రమేష్, భరత సింహారెడ్డి , సిపి తిరుపతయ్య, నర్సిరెడ్డి ,మాజీ ఎంపీ టీసీ, డీలర్ శేఖర్, రాజు, వెంకటేశ్వర్ రెడ్డి, ఖాజా హుస్సేన్, జాకీర్ శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుసముద్దీన్, బోయ నరసింహ పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలి


- ఎంఐఎం మాజీ మండల అధ్యక్షులు అబ్దుల్‌మునీర్



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మండ లంలో రైతుల భూముల్లో సర్వే జరిగిన రైతులకు న్యాయం జరిగేటట్లు చూ డాలని హజ్ సొసైటీ జిల్లా మెంబర్ , ఎంఐఎం మాజీ మండల అధ్యక్షులు అబ్దుల్ మునీర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతు లకు పూర్తిస్థాయిలో రైతులు అభిప్రా యాల మేరకు.. నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఊట్కూర్ చెరువు ప్రాం తంలోని భూములు కోల్పోవాల్సి వస్తుందేమో అనే (సంసిద్ధంలో) రైతులు ఉన్నారని, కెనాల్ లోభాగంగా చేసిన సర్వేలలో భూములు కోల్పోతున్నామని రైతులకు తెలిసిందని, కోల్పో యిన భూములకు నష్టప రహారం ఎంత చెల్లిస్తు న్నారో తెలియక రైతన్నలు సంసిద్ధంలో ఉన్నారన్నారు. రైతులకు న్యాయం జరిగే విధంగా అధికారులు, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భూములు కోల్పోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మూడింతలు కలిపి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టౌన్ ఎంఐఎం మాజీ అధ్యక్షులు పాషా. స్థానిక మాజీ ఉప సర్పంచ్ రఫీ (పార్ల) ఫయాజ్ నగిరి , ఖాజా హుస్సేన్, ట్రైలర్ వాకర్ ఉన్నారు.

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని క్యాతన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తర గతి విద్యార్థులకు 9వ తరగతి విద్యా ర్థులు మంగ ళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. క్యాతన్ పల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకుని బోర్డ్ పరీక్ష లు రాయడానికి వెళుతున్న 2024-25 బ్యాచ్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాలను వదిలి వెళుతున్న పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా భావోద్వేగానికి గురయ్యారు. వివిధ సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యం పట్ల ప్రేరణ కలిగిస్తూ సందేశాలిచ్చారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యా యుడు కనకప్ప 54 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎం సత్య నారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ సరిత, పాఠశాల ఉపాధ్యాయ బృందం వెంకటప్ప, కనకప్ప, దత్తాత్రి, కృష్ణ, సునీత, రెడ్డప్ప, నర్సప్ప, బాలరాజ్, సంతోష్ కుమార్, కవిత, బాలరాజ్ పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేసుకోండి : ఎంపీడీవో

నవ తెలంగాణ - ఊట్కూర్

అనుమతిలేని అనధికార లేఔట్‌లలో ప్లాట్లు కొన్నవారు ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేయించుకోకపోతే ఇబ్బందులు తప్పవని ఎంపీడీవో ధనుంజయగౌడ్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో అనధికార లేఅవుట్లు ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులతో, ఎం.పీ.ఓ లక్ష్మీ నరసింహ రాజుతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని వల్లంపల్లి. పగిడిమర్రి, ఊట్కూర్, పులిమామిడి ,గ్రామాలలోని అనధికార లేఔట్లలో ప్లాట్లు కొని ఎల్ఆర్ఎస్ ద్వారా రెగ్యులరైజేషన్ కోసం వెయ్యి రూపాయల రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారందరికీ పంచాయతీ కార్యదర్శులు ఫోన్ చేసి ఈ నెల 31వ తేదీ వరకు 25శాతం డిస్కౌంట్ తో రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. రెగ్యులరైజ్ చేసుకోలేని వారికి ప్లాట్లకు భవిష్యత్తులో ఎలాంటి నిర్మాణ అనుమతులు ఇవ్వబడవని, వాటిని అమ్ముకోవడానికి కూడా అవకాశం ఉండదని భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురవుతాయని అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని 25 శాతం రాయితీ పొంది అనాధికార లేఔట్‌లలో ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరూ కూడా రుసుం చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ యాప్ ల ద్వారా రుసుము చెల్లించే పద్ధతులను సిబ్బంది వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సాగర్





నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని ఏఐకేఎస్ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్‌లు డిమాండ్ చేశారు. భూ సంరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని ఎస్ ఆర్ గార్డన్‌లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న రైతులకు నోటీసులు ఇవ్వకుండానే దౌర్జన్యంగా పోలిసులను పెట్టి భూసేకరణ చేయడం సరైంది కాదన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గం, సొంత జిల్లా వాసి అయినందున రైతులు తమకు న్యాయం జరుగుతుందని ఆశగా ఉన్నారన్నారు. ప్రభుత్వం రైతుల కడుపు కొడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రైతు ఒకసారి భూమి కోల్పోతే వారి కుటుంబం దేనిపై ఆధారపడి బతకాలో అర్థం కాక దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టబడుతుందని, ప్రభుత్వం వెంటనే రైతులతో చర్చించి భూమికి బదులు భూమి ఇవ్వాలని, లేదా న్యాయమైన పరిహారం 2013 చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ రేట్‌కు మూడింతలు కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఒక్కో ప్రాంతంలో ఒక్కో రేటు ఇస్తుందన్నారు. హైద్రాబాద్ చుట్టూ త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణలో ఎకరానికి కోటి రూపాయలు ఇవ్వడానికి ముందుకొచ్చిందని, మన దగ్గరకు వచ్చే సరికి ఎంత ఇస్తే అంత తీసుకోవాలని భయపెట్టి భూములను తీసుకోవాలని చూస్తుందని, రైతులు భయ పడాల్సిన అవసరం లేద న్నారు. భూములు కోల్పోతున్న రైతాంగానికి ఎర్ర జెండా అండగా ఉంటుందన్నారు. మీకు న్యాయం జరిగే వరకు మేముంటామన్నారు.కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మహేష్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య, రాజు, కేశవ్ గౌడ్, నారాయణ, సాయికుమార్, నర్సిములు గౌడ్, లక్ష్మీకాంత్, అరుణ్,భూములు కోల్పోతున్న రైతులు పాల్గొన్నారు.

ధర్నా - వంటావార్పు విజయవంతం..

అంగన్వాడీలు వెట్టిచాకిరీ చేస్తున్న కనీస వేతనం అమలు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ దగ్గర రెండో రోజు కొనసాగిన అంగన్వాడీల ధర్నా - వంటావార్పు కార్యక్రమానికి వారు హాజరై మద్దతు తెలిపి ప్రసంగించారు. పసిపిల్లలకు, గర్భిణులు, బాలింతలకు ఎన్నో సేవ లందిస్తున్న అంగన్వాడీ లకు కనీస అవసరాలు తీర్చే విధ ంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. పీఎం శ్రీ నూతన విద్యా విధానం మోడల్ కేంద్రాలంటూ ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని, దీన్ని అంగన్వాడీలు ఐక్యంగా ఎదుర్కొవాలని పిలుపు నిచ్చారు. నూతన విద్యా విధానంతో పేదలకు విద్య దూర మవుతుందని కార్పొరేట్ శక్తులకు వ్యాపారంగా మారు తుందని , విద్యలో కాశాయి కరణ పెరిగి మతోన్మాద విధాన నెలవుగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రాటివిటీ అమలు చేయాలని, పర్మినెంట్ చేయాలని, కోర్టులు తీర్పు ఇచ్చిన ప్పటికిని వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వాలు ముందుకు రాకపోవడం దారుణమని విమర్శించారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.18 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ అంగన్వాడీ లు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో అంగన్వాడి పోరాటాల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిన గుర్రాలతో తొక్కించిన తమ పోరాటాన్ని అంగన్వాడీలు వదల లేదని తమ కోరికలను సాధించుకున్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి 13 నెలలు గడుస్తున్న అంగ న్వాడీలకు ఇచ్చిన మాట నిలబెట్టు కోకపోవడం అంగన్వాడీ లను మోసం చేయడమేనని విమర్శించారు. మినీ అంగన్ వాడీ టీచర్ల 10 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించా లన్నారు. మంత్రి సీతక్క హామీ మేరకు.. అంగన్వాడీ టీచర్‌కు పదవీ విరమణ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు హెల్పర్లకు లక్ష రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు సీఐటీయూ నాయకులు అంగ న్వాడీ యూనియన్ నాయకులు వంటావార్పు కార్యక్ర మాన్ని నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామా రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్‌రామ్ , అంగ న్వాడీ యూనియన్ నాయకులు పుష్ప రాధమ్మ, నారా య ణమ్మ, ప్రసంగించారు. బడ్జెట్ సమావేశంలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.18 వేల రూ. కనీస వేతనం నిర్ణయించి అమలు చేయాలని, ఆన్‌లైన్ పనులతో మానసిక ఒత్తిడీ పెరుగుతుందన్నారు. ఆరోగ్య సమస్యలు ఎక్కువవు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ధర్నా శిబిరం దగ్గరకు వచ్చిన తహసీల్దార్ అమరేందర్ కృష్ణకు వివి ధ డిమాండ్లతో వినతి పత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో కళావతి ,చంద్రకళ, రమాదేవి సత్యమ్మ, బుగ్గమ్మ, విజయలక్ష్మి, పద్మలతో పాటు అంగన్వాడీ టీచర్లు, హెల్పార్లు పాల్గొన్నారు.

బీసీ బిల్లుకు మద్దతు పలికే అవకాశం రావడం అదృష్టం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - మక్తల్

రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్‌కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగంతో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందిం చేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మందుల నరేందర్, శంషుద్దీన్, చిన్న నర్సిములు, కావలి తాయప్ప, గుంతలి శివ కుమార్, కావలి ఆంజనేయులు, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, శేఖర్ ,నరసింహ, చెన్నయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైల్వే జనరల్ మేనేజర్ కృష్ణాకు రాక

నవతెలంగాణ - క్రిష్టా

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు అరుణ్‌కుమార్ జైన్ బుధవారం కృష్ణా రైల్వే జంక్షన్‌కు విచ్చేస్తున్నట్లు రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ నుంచి ఆయన ప్రత్యేక రైలులో బయలుదేరి కృష్ణాకు మధ్యాహ్నం రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని వివరించారు. స్టేషన్ ఆవరణాన్ని, కొత్త రైల్వే లైన్లను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం సికింద్రాబాద్‌కు బయలుదేరుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే రైల్వే పోలీసులు స్టేషన్ పరిసర ప్రాం తాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.

నేడు రైళ్లను ఆపాలని నల్లబ్యాడ్జిలతో నిరసన..

మండల కేంద్రంలోని కృష్ణా రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లను ఆపాలని నల్ల బ్యాడ్జి ధరించి నిరసన చేపడుతున్నట్లు మండల అఖిలపక్ష నాయకులు అమర్ దీక్షిత్ మంగళవారం తెలిపారు. నారాయణపేట జిల్లాలోని అతిపెద్ద రైల్వే స్టేషన్ గా సుదీర్ఘ చరిత్ర కలిగిన కృష్ణా రైల్వే స్టేషన్ లో కరోనా కన్న ముందు ఆపుతున్న 14 ఎక్స్ప్రెస్ రైళ్లను కరోనా సందర్భంగా రద్దు చేయడం జరిగిందని, అయితే కరోనా తర్వాత ఆ రైళ్లను మళ్లీ ఆపకుండగా పూర్తిగా రద్దు చేయడం జరిగిందని వెంటనే వాటిని ఆపాలని బుధవారం అఖిలపక్ష నాయకులతో నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలుపుతున్నట్లు నాయకులు అమర్‌దీక్షిత్ వెల్లడించారు. బుధవారం కృష్ణా రైల్వే స్టేషన్‌కు వస్తున్న రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తమ వినతిని అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా రైల్వే స్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను ఆపాలని కేంద్ర మంత్రులకు రైల్వే అధికారులకు ఎంపీలకు, ఎమ్మెల్యేలకు పలుమార్లు వినతి పత్రం అందించి ఎన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఫలితం లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు వస్తున్న జనరల్ మేనేజర్ సుదీర్ఘ చరిత్ర కలిగిన ప్రస్తుత జంక్షన్ గా ఏర్పడ్డ కృష్ణా రైల్వే స్టేషన్‌లో నీళ్లు నింపుకోవడానికి ఆగుతున్న ప్రతి రైళ్లకు టికెట్ ఇచ్చి రద్దయిన 14 ఎక్స్ప్రెస్ రైళ్లను మళ్లీ పునరుద్ధరించాలని కోరుతామని, లేనిచోపెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ పరిధిలో నిరసన ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

జీ.పీ కార్మికుల పెండింగ్ జీతాలను చెల్లించాలి : టీయూసీఐ



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మంగళవారం కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కు తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎదిరింటీ నర్సిములు అధ్యక్షత వహించారు. టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.నరసింహ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి బోయిన్ పల్లి రాము, టీయూసీఐ జిల్లా ఉపా ధ్యక్షులు ఏజీ భుట్టో హాజరై మాట్లాడుతూ నారా యణపేట జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మి కుల నాలుగు నెలల పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు అనేక పోరాటాలు ఉద్య మాలు నిర్వహించిన ఫలితంగా డిసెంబర్ లో 139 కోట్లు విడుదల చేయగా కొన్ని నెలలకే సరిపోగ మళ్లీ యధావిధిగా రెండు మూడు నెలలుగా పెంటింగ్ లో జీతా లు మిగిలిపోయి, గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఇచ్చేది రూ. 9,500 లు. అది కూడా నెల నెల ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వం డిసెంబర్ నుంచి నేరుగా వర్కర్స్ అకౌంట్లో జమ చేస్తామని చెప్పిన, మూడు నెలలు గడచిన రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్కరికీ అకౌంట్లో నెల జీతం పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు ఇవ్వకపోతే జిల్లా వ్యాప్తంగా కార్మికులను కూడగట్టుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.అనంతరం డీఎల్పీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జీ.పీ జిల్లా ఉపాధ్యక్షులు సుశాంత్, ఎ.నర్సిములు, నరేష్, రామచందర్, నరసింహ, మహాదేవ్, రఫీ, నర్సిములు, బాలకృష్ణ, తాయప్ప, ఆశప్ప, బాలప్ప, రఘు, మొగులప్ప, కృష్ణయ్య, భారతమ్మ పాల్గొన్నారు.

రాజీవ్ యువవికాసం పథకంలో ..
వికలాంగులకు ఐదుశాతం కేటాయించాలి

- జిల్లా అధ్యక్షురాలు ఈ.రాధమ్మ,ప్రధాన కార్యదర్శి కే.కాశప్ప

నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మార్చి 17 న ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లతో పాటు వికలాంగుల కార్పొరేషన్‌ను చేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నారాయణపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ.రాధమ్మ, కే.కాశప్ప మంగళవారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు 6 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది నిరుద్యోగులకు రూ. లక్ష నుంచి రూ. 4 లక్షల వరకు లోన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని, ఈ పథకం ద్వారా 25 వేల మంది నిరుద్యోగ వికలాంగులకు మేలు జరుగుతుందని తెలిపారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ 5 శాతం ప్రత్యేకంగా వికలాంగులకు కేటాయించాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్ విడు దల చేసిన నోటిఫికేషన్లలో ఎక్కడ కూడా వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తామని పేర్కొనలేదని పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం అమలు కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్స్ ఇచ్చిన నోటిఫికేషన్స్ ను సవరణ చేసి, విక లాంగులకు 5 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా తిరిగి నోటిఫికేషన్ జారీ చేయాలని, వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయకుండా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం అంటే వికలాంగులను మోసం చేయడమే అవుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్‌ను చేర్చకుంటే ఉద్యమిస్తామని ఎన్పీఆర్డీ జిల్లా కమిటీ హెచ్చరించింది.

బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వం ఎందుకు..?

- నడిగడ్డ ఆకుల పోరాడ సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని నీలహళ్లి, పాతపాలెం మధ్యలో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో అలసత్వం ఎందుకని, ఇట్టి సమస్యలను పాలకులు, అధికారులు ఎందుకు పరిష్కరించడం లేదని ఈరోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణాన్ని సమితి నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో బ్రిడ్జి నిలిచిపోవడం విచిత్రంగా ఉందని ఈ విషయంపై పాలకులు. అధికారులు ఇట్టి సమస్యలు పరిష్కరించడంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని తెలిపారు. నీలహళ్లి పాతపాలెం గ్రామాల మధ్యలో ఉన్న బ్రిడ్జి నిర్మాణం దాదాపు 20 గ్రామాలకు రాకపోకలు కొనసాగుతుందని మూడు సంవత్సరాల క్రితం నుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనికి కారణం కాంట్రాక్టర్ మరియు పాలకుల నిర్లక్ష్యమే అని అన్నారు. అభివృద్ధి కోసం పార్టీలో చేరుతున్నానని చెప్పిన ఎమ్మెల్యే అభి వృద్ధి ఏంటో ఇక్కడ మీ పాలనలో అర్ధాంతరంగా ఉన్న బ్రిడ్జి నిర్మాణం చూస్తే స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే స్వయానా భూమి పూజ చేశారని, ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వెనక అంతర్యం ఏమిటో అర్థం కావడంలేదన్నారు. కాంట్రాక్టు కమిషన్ల కోసం అభివృద్ధి పనులను అసంపూర్తిగా నిలుపుతూ, నడిగడ్డ ప్రజలను అనేక హామీలతో మరియు అభివృద్ధి పేరుతో మోసానికి గురి చేస్తున్నారని ఇలాంటి పాలకులను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. మీ పాలనలో గద్వాల నియోజకవర్గ అభివృద్ధి నెరవేరడం లేదని, మీ అభివృద్ధిని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని అన్నారు. వెంటనే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు బలరాం నాయుడు, మునెప్ప, ఇస్మాయిల్,రాము, జగదీష్,జమ్మన్న, ఆంజనేయులు, నాగరాజు,మల్దకల్, భూపతి నాయుడు, ప్రేమ్ రాజ్, రంగప్ప, తోక గోవింద్, నాగేంద్ర పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ధరూర్ : బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు మంగళవారం అందజేశారు. పార్టీ తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు కేసీఆర్,కేటీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు జంపన్న కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంద న్నారు. మం డలంలోని జాంపల్లె గ్రామానికి చెందిన జంపి రెడ్డి (జంపన్న) బీఆర్ఎస్ కార్యకర్త కొద్ది రోజుల క్రితం జరిగిన రైలు ప్రమాదంలో మృతి చెందారు. బీఆర్ఎస్ కార్య కర్తగా సభ్యత్వం నమోదు చేసుకోగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు.. వారి స్వగృహానికి వెళ్లి ఆయన భార్య పద్మమ్మకు రెండు లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసినట్లు తెలిపారు. అంతకు ముందు జంపన్న చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనేష్, నూర్ పాషా, డీ. శేఖర్ నాయుడు, శ్రీ రాములు, వెంకటేష్ నాయుడు, గంజీపేట రాజు, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్,రాజు నాయుడు, తిరుమలేష్, ముని మౌర్య అబ్రహం, రవీందర్, నక్క రవి, శివ, రాజు, నల్ల గట్ల రాముడు, నాయ కులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయాలి

• సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ్మా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. స్థానిక సమస్యలపై సర్వేలో భాగంగా మంగళవారం పట్టణంలోని చింతల్ పేట మద్రాసు పేట బీసీ కాలనీ, సుంకులమ్మ మెట్టు కాలనీలోని ప్రజలు, కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన, డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా ఆలస్యం చేస్తున్నారని, లబ్ధిదారులలో ఇప్పటికే కొంత మంది చనిపోయారని, మళ్లీ అనర్హుల పేరుతో కొంతమందిని తొలగించడం అన్యాయమని లబ్ధిదారులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఇంటికి నల్లా కనెక్షన్లు ఇవ్వడానికి మున్సిపాలిటీ నుంచి తీవ్ర ఆలస్యం చేస్తున్నారని చింతలపేట మద్రాస్‌పేట తదితర వీధులలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. వీధులలో శుభకార్యాలు జరుపుకోవడానికి ఇబ్బందిగా ఉందని, ప్రైవేటు ఫంక్షన్ హాల్‌కు వెళితే వేల రూపాయలు దోచుకుంటున్నారని, వార్డుకు ఒక ఫంక్షన్‌హాల్‌ను ఆధునిక వసతులతో ఏర్పాటు చేసి నిర్వహణకు సిబ్బందిని కేటాయిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వీధులలో ఏర్పాటుచేసిన మినీ వాటర్ ట్యాంకులను రెగ్యులర్‌గా శుభ్రం చేయడం లేదని, దీంతో అపపరిశుభ్రమైన నీటిని తాగాల్సి వస్తుందని, జిల్లా కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదిక తయారు చేసి సమస్యల పరిష్కారానికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సర్వే లో అనిల్, చందు తదితరులు పాల్గొన్నారు.

రూ.18వేల వేతనం చెల్లించాలి

• తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్,వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా.. కలెక్టర్ కార్యాలయం ఎదుట రెండు రోజుల పాటు వంటావార్పుతో మహా ధర్నా నిర్వహించాలనే పిలుపులో భాగంగా మంగళవారం గద్వాల పాత కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఈమేలమ్మ మాట్లాడుతూ గత కొంతకాలంగా అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం చేయాలని సమ్మెలో పోరాటాలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్పందించి మేము అధికారంలోకి వస్తే అంగన్వాడీల కనీస వేతనం రూ. 18 వేలు అమలు చేస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రెండు లక్షలు, ఆయాకు లక్ష రూపాయలు అమలుతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని మేనిఫెస్టో హామీ ఇచ్చి ఇప్పటివరకు మంత్రి, కమిషనర్ చర్చలు జరిపి ఇచ్చిన హామీ అమలు చేయకపోవడంతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ మాట్లాడుతూ కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను బలోపేతం చేయాల్సిందిపోయి నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకుందని అన్నారు. అందులో భాగంగా పీఎంశ్రీ అనే పథకం, నిధులు మొత్తం తగ్గించడంతో అందాల్సిన మేరకు పౌష్టిక ఆహారం అందడంలేదని, పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని, గుజరాత్ కోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయాలని, కేంద్రం తీసుకొచ్చిన జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేసి మినీ నుంచి మెయిన్ గా మారిన టీచర్లకు పది నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని, ప్రమాదా ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రిటర్మెంట్ బెనిఫిట్స్ జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా న్యూట్రిషన్ ఎక్స్పర్ట్ ఐసీడీఎస్‌ను బలపేతం చేసేందుకు నిధులు పెంచాలని చెబుతున్న ప్రభుత్వమే పట్టించుకోకుండా అంగన్‌వాడీ వ్యవస్థను మొత్తం రద్దు చేయాలని చూస్తుండడంతో పాటు కార్మిక హక్కులను హరించే విధంగా చట్టాలను కోడ్‌లుగా మారుస్తుందని అన్నారు. దీంతో కార్మిక వర్గం సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు కనీస వేతనాలు అడిగే కోల్పోతారని అన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి : సీడీపీఓ



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆలూరు గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ హేమలత హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ అనేది గ్రామా, మండల, జిల్లాలో కొంత మంది వ్యక్తులతో ఏర్పడే బృందం అని, బాలలపై ఏవిధమైన వేధింపులు, అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అన్నారు. ఈ కమిటీలు బాలల హక్కులను కాపాడడంలో, వారికీ ఎదురయ్యే సమస్యలు పరిష్కరించేందుకు పని చేస్తాయని అన్నారు. బాలలంతా బడికి వెళ్లాలా చూడడం, బాలలపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూడడం, బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలు ఎలాంటి పనులకు వెళ్లకుండా చూడడంతో పాటు బాలల ఎదుర్కొంటున్న సమస్యలన్నిటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తాయని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనషిక లైంగిక వేధింపులు నుంచి రక్షణకు 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి నరసింహ, సూపర్‌వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి హజాజ్ అమ్మద్, హెల్త్ సూపర్‌వైజర్ పుష్పలత, హెచ్‌ఎం బుడ్డన్న , అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ముచ్చటపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదులలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు విశ్వనాథ్ , సీఆర్పీ రమేష్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాం

• ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద



జోగులాంబ గద్వాల : మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తామని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. మంగళవారం మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మార్చి 19న హైదరా బాద్‌లో నిర్వహిం చనున్న మల్లు స్వరాజ్యం 3 వ వర్ధంతి సభకు మహిళాలు అధిక సంఖ్యలో హాజరైం సభను విజయవంతం చేయా లనీ కోరారు. నాడు దున్నేవాడికే భూమి కావాలని, వెట్టి చాకిరీ విముక్తి కావాలని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పో రాడిన వీరనారి మల్లు స్వరా జ్యం జీవితం నేటి యువతరానికి ఆదర్శమని అన్నారు. భూమి , భుక్తి , విముక్తి పోరాటాల ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. ప్రజలు విద్యా , వైద్యం , ఉపాధి కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెలమ్మ , ఐద్వా నాయకులు సలోమి , ఫారిద , గోవిందమ్మ, సువర్ణ, పద్మ, వరలక్ష్మి , చెనమ్మ , రేణుక తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'పనులను పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను వారంరోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన సీసీరోడ్లు , నిర్మాణపు పనుల పురోగతిపై మండలాల వారీగా ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులలో పూర్తి నాణ్యత, పారదర్శకత పాటించడంతో పాటు, ప్రతి పనికి సంబంధించిన వివరాలను అందుబాటులో ఉంచాలని అన్నారు. మండలాల వారీగా పూర్తయిన పనుల జాబితా, ఎఫ్‌టీఓ జనరేషన్, పెండింగ్‌లో ఉన్నవి, పురోగతిలో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో, ఎంబీ రికార్డింగ్ , ఎఫ్‌టీఓ జనరేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పనిలో మెటీరియల్, లేబర్, మిషన్ వినియోగం వివరాలు స్పష్టంగా ఉండాలని, రోజువారీ పనుల నివేదికను సమర్పించాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అన్ని పనులకు సంబంధించిన ఎంబీ రికార్డింగ్ పూర్తయ్యాక వెంటనే ఆన్‌లైన్ ద్వారా అప్లోడ్ చేయాలని అన్నారు. స్వయంగా ఫీల్డ్ విజిట్ నిర్వహించి పనుల నాణ్యతను పరిశీలిస్తానని, నిబంధనల ప్రకారం పనులు జరుగు తున్నాయా లేదా అన్నది పర్యవేక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, పంచాయతీ రాజ్‌ఈ.ఈదామోదర్‌రావు, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.



పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎంశ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్వాడీ సెంటర్స్‌ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మాదమ్మ , ఏమేలమ్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాలకు పోటీగా మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలతో పీఎం శ్రీ పథకం కింద ప్రీ ప్రైమరీ కేంద్రాలను ప్రారంభించాలని కేంద్రం నిర్ణయాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ విధానం వల్ల ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మొబైల్ అంగన్వాడీ సెంటర్స్‌తో టీచర్స్ అండ్ హెల్పర్ అందించే సేవలు ప్రజలకు దూరం అవుతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అశాస్త్రీయ నూతన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ ప్రకారం అంగన్వాడీలకు రూ.18 వేల వేతనం తక్షణమే పెంచి ఇవ్వాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మినీ నుంచి మెయిన్ అయిన అంగన్వాడీ టీచర్లకు ఇప్పటివరకు 10 నెలల వేతన బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయస్థానాల సూచనలు సైతం పెడ చెవిన పెట్టయని విమర్శించారు. తమ పోరాటం కేవలం అంగన్వాడీ అండ్ హెల్పర్స్ కోసం మాత్రమే కాదని ఈ దేశంలోని గర్భిణీలకు,చిన్నారుల కోసం నాణ్యమైన పౌష్టికాహారం అందించడం కోసం కూడా పోరాడుతున్నామని అన్నారు. రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌కు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పింఛన్ అమలు చేయాలని అన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఒక పూట బడి మే నెల అంతా ఇద్దరికీ సెలవులు నిర్ణయం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ లో ఖాళీ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించి అంగన్వాడి అండ్ హెల్పర్స్ పై అదనపు పని భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ పరిరక్షణ కోసం దీర్ఘకాలంలో తాము చేసే కార్మిక వర్గ ఉద్యమాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ.వీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ , తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సలోమి , సీతమ్మ , మోహనమ్మ , అరుణ, జ్యోతి , ఫరీద , ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కళాకారుల అవార్డుకు..
దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

2025 సంవత్సరానికి ఆగస్టు 7న "జాతీయ చేనేత దినోత్సవం" సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూ జీ పేరు మీద రాష్ట్ర ప్రభుత్వ అవార్డు అందించేందుకు చేనేత కళాకారులు డిజైనింగ్ వృత్తిలో నైపుణ్యం కలిగిన చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళీ శాఖ సహాయ సంచా లకులు పీ.గోవిందయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు కింద విజేతలైన వారికి రూ. 25000/- నగదు పురస్కారం, ప్రశంసా పత్రం, మెమెంటోతో పాటుగా శాలువాతో సన్మాని స్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరలు, నారాయ ణపేట చీరలు, జనరల్ వెరైటీస్ వంటి చేనేత రకాలలో నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. వీవింగ్ కేటగిరిలో అత్యంత నైపుణ్యం ఉండి 2024 డిసెంబర్ 31 నాటికి 30 సంవత్సరాలు ఉండి 10 సం. అనుభవం కలిగి ఉండాలని, డిజైనింగ్ కేటగిరిలో దరఖాస్తుదారుల వయసు 2024 డిసెంబర్ 31 నాటికి 25 సం. వయసు, 5 సంవత్సరాల అనుభవం ఉండాలని పేర్కొన్నారు. అర్హులైన చేనేత కార్మికులు ఏప్రిల్ 15 వ తేది వరకు చేనేత ,జౌళి శాఖ కార్యాలయంను సంప్రదించి దరఖాస్తుతో పాటు వారు తయారు చేసిన పూర్తి వస్త్రమును కార్యాలయంలో సమర్పించాలని కోరారు. ఈ అవార్డుకు సంబంధించి సేకరించిన దరఖాస్తులను కలెక్టర్‌చే రాష్ట్రస్థాయి కమిటీ వారికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న డిజైన్‌లను గతంలో ఎవరు కూడా తయారు చేసే ఉండకూడదని, నమూనాకు పంపించు వస్త్రం పూర్తిగా ఉండాలని, నమూనాను ఎవరి నుంచి కూడా అమ్మడం , కొనడం వంటివి చేయరాదని, వస్త్రం తానే స్వయంగా మగ్గంపై తయారు చేసి డిజైన్ రూపొందించినట్లు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సమర్పించిన నమూనాను అవార్డు ప్రధానం చేసిన తర్వాత రాష్ట్ర సంచాలకులు సంబంధిత చేనేత కళాకారునికి /డిజైనర్ కు పోస్ట్ ద్వారా పంపబడునని ఈ సందర్భంగా సూచించారు. వివరాలకు సెల్ నం. 95737300560కు సంప్రదించాలని కోరారు.

జోగులాంబ ఆలయ అభివృద్ధిపై సమీక్షా

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రఖ్యాత జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ అజయ్ కల్లం సమీక్ష నిర్వహించారు. మంగళవారం ప్రజా భవన్ లో జరిగిన ఈ భేటీలో జోగులాంబ ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన ప్రణాళికపై చిన్నారెడ్డి, అజయ్ కల్లం చర్చించారు. కొన్నేళ్ల క్రితం మహబూబ్ నగర్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సందర్భంగా అజయ్ కల్లం జోగులాంబ ఆలయాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారు. జోగులాంబ ఆలయ అభివృద్ధిలో ఉన్న అనుభవాన్ని అజయ్ కల్లం పంచుకున్నారు. జోగులాంబ ఆలయ అభివృద్ధి కోసం దేవాధాయ, ధర్మాధాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ సహా ఆలయ కమిటీతో ఇప్పటికే రెండు సార్లు సమీక్షా సమావేశాన్ని నిర్వహించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. వచ్చే 20న మరో మారు సమావేశాన్ని నిర్వహించి జోగులాంబ ఆలయ అభివృద్ధి పనులపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు చిన్నారెడ్డి వివరించారు. సత్వరమే చేపట్టాల్సిన పనుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని చిన్నారెడ్డి పేర్కొన్నారు. తక్షణ పనులలో భాగంగా ఆలయ ప్రాంగణంలో లైటింగ్, పార్కింగ్, ఆలయ చరిత్రతో ప్రచార బోర్డులు పెట్టాలని, అందుకు బస్సు స్టాండ్స్, రైల్వే స్టేషన్స్, ముఖ్య ప్రదేశాలను ఎంపిక చేయాలని కమిటీకి ఆదేశించినట్లు చిన్నారెడ్డి తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా బోటింగ్, టూరిజం అభివృద్ధి, అతిథి గృహాల నిర్మాణాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, ఆర్చిల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ భేటీలో వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాఘవ రెడ్డి, రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీడ్స్ గ్రోవర్స్ సంఘం అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ కేశవులు పాల్గొన్నారు.



ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి

• వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు కోరారు. గట్టు మండలంలో వ్యవసాయ కూలీలు ఉపాధి కార్మికులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 15 నుంచి సర్వే నిర్వహించారు. సర్వే సందర్భంగా గుర్తించిన ఆ సమస్యలపై మంగళవారం గట్టు ఎంపీడీవో కార్యాలయంలోని సూపరింటెండెంట్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రెప్ప మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే జిల్లా వ్యాప్తంగా చేయడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గత నాలుగు రోజులుగా గట్టు మండలంలోని గ్రామాలలో సర్వే చేయడం జరిగిందని సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక ఉపాధి కూలీలు ఎదురు చూస్తున్నారని పోస్ట్ ఆఫీస్ అకౌంట్లు లాక్ పడటంతో చేసిన పనికి డబ్బులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని విమర్శించారు. గొర్లఖాన్దొడ్డి ,గంగిమన్ రెడ్డి ,తారాపురం గ్రామా లలో ఉపాధి హామీ పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి కూలీల బిల్లులు తక్షణమే చెల్లించాలని, పని ప్రదేశంలో తాగ డానికి నీరు ఏర్పాటు చేయాలని కోరారు.ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన గడ్డ పారలు తట్టలు బిందెలు మెడికల్ కిట్టు ఇవ్వడం లేదని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ. 600 లు ఇవ్వడం లేదని అన్నారు లేనిచో ప్రజ లను సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి కర్రెప్ప,బుడ్డన్న, రామకృష్ణ, తిమ్మప్ప పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి పాఠశాలలో చదువుకొని ఈ పాఠశాల లో మంచి విషయాలను నేర్చుకోవడం జరిగిందని, నేడు పాఠశాలను విడిచి వెళ్లాల్సిన సమయం వచ్చిన ప్రతి విద్యార్థి జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదిగినా.. మనం చదువుకున్న పాఠశాలను గురువులను ఎప్పటికీ మర్చిపో రాదని సూచించారు. ఒక టైం టేబుల్ నిర్ణయించుకొని ఏకాగ్రతతో చదువుకోవాలని అన్నారు. పరీక్షా సమయంలో ఎవరూ కూడా ఆందోళన పడకుండా ఏకాగ్రతతో పరీక్షలను రాసి మంచి ఉత్తీర్ణతను సాధించాలన్నారు. రాష్ట్రం లోనే పదో తరగతి పరీక్షలలో గద్వాల మొదటి ర్యాంకును సాధించే విధంగా విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ నాగిరెడ్డి, నరహరి శ్రీని వాసులు, పూడూరు కృష్ణ, స్వచ్ఛంద సంస్థ అధినేత రత్నంసింహా రెడ్డి, నాయకులు గువ్వల గోపాల్, పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జీ. సురేష్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, భవిష్యత్‌లో క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉత్తమ లక్ష్యాలను అధిగమించి ఉన్నత స్థాయిని చేరుకోవాలని ఆకాంక్షించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు.. ఉత్తీర్ణత శాతం, ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక కార్యా చరణ అమలు చేయడం జరిగిందని, పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ నందికర్, పెద్దలు శేశం పల్లి నరసింహులు, జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఎస్తేరు రాణి , అంపయ్య హాజరై మాట్లాడారు. విద్యార్థులు కనీసం డిగ్రీ, బీటెక్ వరకు చదువులు కొనసాగించాలని సూచించారు. గత నాలుగు సంవత్సరాలుగా మండల స్థాయిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచే పదవ తరగతి విద్యార్థులకు అందజేసే పారితోషకం వరుసగా రూ.10000లు, రూ.8000లు, రూ. 5000ల నగదును ఈ సంవత్సరం కూడా మొదటి మూడు స్థానాల్లో ఉన్న విద్యార్థులకు అందజేస్తామని తెలిపారు . రాజేశ్వర్ రెడ్డి పాఠశాల ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, జ్యోతి,సుజాత, శుభ, భాస్కర్,మణెమ్మ వరలక్ష్మి ,రమణమ్మ సుహాసిని, జాకీర్ హుస్సేన్, లోకేశ్వరి, ప్రశాంతి, నాగేశ్వరరావు, ప్రదీప్, జయమ్మ, పద్మ మంజుల భాయి, బలరాముడు, గీత ,మాధవి లత, నాగరాజు, విజయ్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత సర్వేయర్‌ను నియమించాలి : సీపీఐ

నవతెలంగాణ - మల్దకల్

తహసీల్దార్ కార్యాలయంలో పనిచేసే సర్వేయర్ రెండు మండలాలలో పనిచేసేందుకు ప్రభుత్వం నిర్ణయిం చిందని, దీంతో అయితే ఒకే సర్వేయర్ రెండు మండలాలలో పనిచేయడంతో ఏ మండలంలో సరిగా రైతుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యే పరిస్థితి లేకపోలేదని సీపీఐ నాయకులు, రైతులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతుల భూ కొలతల సమస్యలు సత్వ రం పరిష్కారం కాకపోవడంతో దీర్ఘకాలికంగా రోజు రోజుకు దరఖాస్తులు పేరుకుపోతున్నాయని, సర్వేయర్ రైతుకు ఇచ్చిన నోటీసులు నోటీసులుగానే, వాయిదాలుగానే ఏర్పడుతున్నాయి తప్పా రైతుల తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే సర్వేయర్ ఉండడంతో రైతుల సమ స్యలు పరిష్కరించాలని, కోర్టు సమస్యలు పరిష్కారం చేయాలా..? పెండింగ్ పనులను పరిశీ లించాలా అర్థం కాక సర్వేయర్ గందరగోళంలో ఉన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత సర్వేయర్‌ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భా రత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సీపీఐ ఎల్కూర్ గుంటన్నగారి రంగన్న, దేవర్ల తి మ్మప్ప, పక్కిరన్న,శివప్ప, అన్వర్, నర్సింహులు, వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అక్రమ అరెస్టులు తగదు

• బీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య



జోగులాంబ గద్వాల : రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం తగదని బీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య అన్నారు. మంగ ళవారం బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్యను, బీఆర్‌ఎస్‌వీ నాయకులను అరెస్ట్ చేసి ఐజ మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ చిన్న కార్యక్రమం అయినా అరెస్టులతో ఆగమాగం అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా అక్రమ అరెస్టులతో ముందుకు సాగుతున్నదన్నారు. సంవత్స రానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, కేవలం 12000 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశా రన్నారు. విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని మోసం చేసిం దన్నారు.విద్యార్థినులకు స్కూటీలు, చేయూత కింద మహిళలకు రూ. 2500 ఇస్తానని చెప్పి మోసం చేశా రన్నారు. గురుకులాలలో మౌలిక సదు పాయాలు కల్పించకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా విద్యార్థులు కలుషి తమైన ఆహారం తిని ఇప్పటికే దాదాపు 83 పైగా విద్యార్థులు మరణిం చారన్నారు. తక్షణమే మరణించిన విద్యార్థులకు రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో బీఆర్‌ఎస్‌వీ విద్యార్థులు, నిరుద్యో గుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు చేసే విధంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయినా వారిలో టౌన్ మాజీ ప్రెసిడెంట్ కుర్వ వీరేష్, రాజు ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

6

ఉమ్మడి మహబూబ్‌నగర్

బుధవారం | మార్చి, 19.2025 | www.navatelangana.com

వయోజనులంతా ఓటు హక్కు కలిగి ఉండాలి: కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి

ఏప్రిల్ 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకుంటే, రాబోయే ఎన్నికల్లో ఓటరుగా అవకాశం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఫామ్ 6, 7, 8 లపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఫామ్ 6, 7, 8 లపై అవగాహన కలిగి ఉండాలని, వీటిపై ఏమైనా సందేహాలు ఉంటే నివేదిస్తే, వాటిని ఎన్నికల సంఘానికి సమర్పించడం జరుగుతుందని చెప్పారు. ఏప్రిల్ 1, 2025 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఫామ్ 6 ద్వారా కొత్త ఓటర్ గా నమోదు చేయవచ్చని చెప్పారు. ఎవరైనా ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసం మారినప్పుడు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకొని మార్పు జరిగిన ప్రాంతంలో ఓటు పొందవచ్చని చెప్పారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సూపరిండెంట్ కిషన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నుంచి రాజేంద్రప్రసాద్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి గట్టు యాదవ్, బిజెపి నుంచి కుమారస్వామి, సీపీఐ(ఎం) నుంచి పరమేశ్వర ఆచారి, టిడిపి నుంచి కొత్తగళ్ల శంకర్, బీఎస్పీ నుంచి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పంటలు ఎండిపోకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ వనపర్తి

జిల్లాలో యాసంగి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం తాండ పరిధిలో ఇటీవల ఎండిపోయిన వ్యవసాయ పొలాలను పరిశీలించారు.వనపర్తి మండల పరిధిలోని తిరుమలయ్య గట్టు ప్రాంతంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను అది అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పరిశీలించారు. మొత్తం ఎన్ని ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని జిల్లా వ్యవసాయ అధికారిని ఆరా తీయగా, 36 మంది రైతులకు చెందిన 45 ఎకరాల వరకు పంట ఎండిపోయినట్లు చెప్పారు. స్థానిక రైతులు మాట్లాడుతూ తామంతా బోరు బావుల పైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నామని, విద్యుత్ సరఫరాలో సమస్యల కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని తమను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులు కొనసాగుతున్న పని ప్రదేశంలో చలువ నీడ, తాగునీటి ఏర్పాట్లు ఉన్నాయా అని ప్రశ్నించి తనిఖీ చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఆర్డిఓకు సూచించారు.డిఆర్‌డిఓ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు నాయక్, విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డిఈ శ్రీనివాసులు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర వ్యవసాయ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

మిషన్ మధుమేహ టిబి స్క్రీనింగ్

జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పానగల్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఉన్నారు. పరీక్షలు చేయించుకోవడానికి వచ్చిన గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ, టీబీ స్క్రీనింగ్ కార్యక్రమాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర వైద్య అధికారులు రామచంద్ర, సాయినాథ్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ- బిజినెస్ న్యూస్

మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు గాయకుడు బిజ్వారం ఎస్. తిరుమలేష్ పాల్గొని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సమాజంలో చదువు యొక్క విలువ,జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల గౌరవం పై గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ చక్కటి పాట మాటలతో ఆకట్టుకొని అవగాహన కల్పించారు.గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ ని మండల ఎంఈఓ, ప్రధానోపాధ్యాయుడు సురేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువతో సన్మానించి పూల బోకెను అందజేశారు.

బీసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది

పెద్దకొత్తపల్లి : సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీసీల పట్ల అపారమైన చిత్తశుద్ధి ఉందని. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారిగా బీసీ కులకననా చేపట్టారని అందులో భాగంగా శాసనసభ వేదిక నుండి మన ప్రజా ప్రభు త్వం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే బడుగు బలహీన వర్గా లైన బీసీ లకు విద్యా, ఉద్యోగ రంగాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తయారు చేసిన బిల్లుకు ఉభయ సభలలో ఆమోదం తెలిపేందుకు కృషి చేయడం శుభపరిణామం అని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి,మన కొల్లాపూర్ ఎమ్మెల్యే మరియు ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావుకు ఇతర శాఖల మంత్రులకు శాసనసభ్యులకు శాసన మండలి సభ్యులకు కొల్లాపూర్ నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల తరుపున ప్రత్యకమైన కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ప్రణాళికా బద్ధంగా సాగునీరివ్వడంలో ప్రభుత్వం విఫలం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు బరోసా కల్పించాలి
- 10 లక్షల ఎకరాలలో ఎండిన పంటలు
- మార్క్‌ఫెడ్ ద్వారా దాన్యంను కొనుగోలు చేయాలి
- రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి నిధులు పెంచాలి
- వ్యవసాయానికి 10 శాతం మాత్రమే కెటాయించిన కేంద్రం
- బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలి
- కిసాన్ సమ్మాన్ పథకానికి కేంద్రం నిధులు పెంచాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్

గత ఏడాదితో పోల్చితే ఈసారి అధికంగా వర్షాలు కురిసాయి. జలాశయాలు నిండుగా ఉన్నాయి. అయినా ప్రణాళికా బద్ధంగా సాగు నీరివ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలి. రికార్డు స్థాయిలో ఈ ఏడాది రబీలో 53 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తే... అందులో 10 లక్షల ఎకరాలు నీరు లేక ఎండుతున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన దిగుబడిని మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. బోనస్ అన్ని పంటలకు వర్తింప చేయాలి. కేంద్రం రైతులకు ప్రతి నాలుగు నెలల కోసారి ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధులను పెంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి ఎద్దడి సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి





నవతెలంగాణ : రబీలో సాగయ్యిన పంటలకు సాగు నీరు లేక ఎండుతున్న దుస్థితిపై మీరు ఉద్యమాలు ఏమైనా చేయనున్నారా ?

సాగర్ : రాష్ట్ర వ్యాప్తంగా దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఏడాది రభీలో 53 లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేశారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసాయి. అన్ని రిజర్వాయర్లలో నీటి నిల్వలు పుష్కలంగా ఉన్నాయి.అయినా రాష్ట్రంలో సాగు నీటి సమస్య ఏర్పడటం పాలకుల వైఫల్యం అని చెప్పవచ్చు. ముందు చూపుతో సరైన ప్రణాళికా బద్ధంగా ముందుకు వెలితే...సాగునీటి సమస్య రాదు. ఈ రాష్ట్రంలో వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సాగుపై సంపూర్ణ అనుభవం ఉంది. మిగితా మంత్రులు సైతం సీనియర్లు ఉన్నారు. అయినా సాగునీటిని విడదల చేయడంలో పూర్తిగా విఫలం చెందారని చెప్పవచ్చు. గోదావరి, కృష్ణ సమీపంలో ఉన్న నీటి నిల్వలను ఉపయోగించకోక పోవడం వల్లనే రాష్ట్రంలో సాగు నీటి సమస్య ఏర్పడింది.

నవ : ఎండిపోతున్న పంటలను కాపాడటానికి మీరిచ్చే సలహాలు ఏమిటి ?

సాగర్ : రిజర్వాయర్లలో ఉన్న నీటిని వెంటనే విడదల చేయాలి. మరో రెండు నెలల్లో వర్షాలు వచ్చి చెరువులు నిండుతాయి. ఈ పరిస్థితుల్లో నీటిని విడదల చేయకుండా నాన్చడం భావ్యం కాదు. కాల్వల నుంచి నీరు వదలితే ఎండుతున్న పంటలు పచ్చగా మారే అవకాశాలున్నాయి. జిల్లాల వారిగా ఒక సారి పరిశీలించి ఎంత సాగు చేశారు నీటి అవసరం ఎంత ఉంది అనే లెక్కలు తీసి పంటలు కాపాడటానికి సాగునీటి వదలడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యులు తీసుకోవాలని కోరుతున్నాం.

నవ : రైతుల కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారు కదా...

సాగర్ : నిజమే...కాని అవి పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. అసెంబ్లీ సాక్షిగా చెప్పిన లెక్కల ప్రకారమే ఇంకా రూ. 10 వేల కోట్లు రుణమాఫి జరగాల్సి ఉంది. 40 శాతం రైతులకు రుణమాఫి కావాలి. రుణమాఫి కాని రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తుల చేతిలో మోసపోతున్నారు. అసలు కంటే మిత్తి అధికం అవుతోంది. అందుకే ప్రతి రైతుకు రైతుబరోసా సకాలంలో ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాం.

నవ : నీరున్నా విడదల చేయకపోవడంలో ప్రభుత్వ ఉద్దేశ్యం ఏమంటారు.?

సాగర్ : నీటి వాడకం విషయంలో ప్రభుత్వం అతి జాగ్రతగా ఉంటున్నామని అనుకుంటుంది. కాని వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. వేరుశనగ, నల్లకుసుమ, కూరగాయలు, వరి, మొక్క జొన్న వంటి పంటలు ఎండుతున్నా... ప్రభుత్వం స్పందించక పోవడం సరికాదు.

నవ : ఎండిన పంటలకు ఎంత పరిహారం ఇవ్వాలని మీరు కోరుతున్నారు.

సాగర్ : వరితో పాటు ఆహార పంటకు రూ. 25వేలు ఇవ్వాలి. అదే వాణిజ్య పంటలకు రూ. 50 వేలు ఇవ్వాలని కోరుతున్నాం. విధానపరమైన నిర్ణయం చేసి రైతులు వెంటనే అదుకోవాలని కోరుతున్నాం. ఎండిన పంటల సమస్య ఒక దిక్కు పంట రేటు పడిపోవడం మరో సమస్యగా మారింది. గత ఏడాది మిర్చి ఎకరాకు రూ. 25 వేలు ఉంటే ఈసారి 12 వేలకు మించి ధర పలకడం లేదు. ఎకరాకు రెండు లక్షల పెట్టుబడితో సాగు చేసే మిర్చి క్వింటాళుకు రూ. 12 వేలు ఇస్తే... ఎలా సరిపోతుంది. వరి, మొక్క, వేరుశనగ వంటి పంటలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నాం.

నవ : వ్యవసాయ రంగానికి ప్రభుత్వ చేయూత ఎలా ఉంది?

సాగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల విషయంలో ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదు. సమశీతోష్ణ మండలం అయిన తెలంగాణలో కూరగాయలు, పండ్లు, ఇతర ఆహార వస్తువులు దిగుమతి చేసుకునే దుస్తితి నెలకొంది. పాలిహౌజ్, గ్రీన్‌హౌజ్, వంటి వాటికి సహాయ సహకారాలు అందివ్వడం లేదు. యంత్రీకరణ మొదలే లేదు. మధ్యదళారీ వ్యవస్థను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. వ్యవసాయ శాఖ బాగుపడితే యావత్ దేశంలో అన్ని రంగాలు బాగుపడుతాయి. బ్యాంకు రుణాలు 18 శాతం ఇవ్వాల్సి ఉండగా కేవలం 10 శాతం మాత్రమే ఇస్తున్నారు.

నవ: కౌలు రైతుల పరిస్థితి ఎలా ఉంది ?

సాగర్ : ఎన్నికల సమయంలో కౌలు రైతులకు బరోసా ఇస్తామని అన్నారు. మన రాష్ట్రంలో 30 శాతం సాగు కౌలు రైతులే చేస్తున్నారు. కౌలు రౌతులకు కార్డులు ఇవ్వడం ద్వారా వారికి అన్ని రకాల సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. బీమా, బరోసా సబ్సీడీలు, నష్టపరిహారం కౌలు రైతులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

నవ : వచ్చే బడ్జెట్ ఎలా ఉండాలని కోరుకుంటున్నారు?

సాగర్ : ఈ నెల 19 ప్రవేశ పెట్టే బడ్జెట్ రైతులకు తగిన విదంగా నిధులు కెటాయించాలి. రుణమాఫి, బరోసా, బోనస్ తధితర వాటిని సక్రమంగా అమలు చేయడానికి ఆ నిధులు ఉపయోగపడాలి. ఈ రాష్ట్రంలో టైమ్‌బాండ్‌తో ప్రాజెక్టులు పూర్తి చేయాలి. లేనిచో బడ్జెట్ పెరుగుతుంది.

నవ : కేంద్రం వ్యవసాయంపై సహకారం ఎలా ఉంది.

సాగర్ : కేంద్రం గతంలో తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రైతు ఉద్యమాల వల్ల వెనక్కి తీసుకొన్నారు. కాని తాజాగా జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ విధానం తీసుకొచ్చింది. ఈ విధానం వల్ల మార్కెట్ విధానం ఉండదు. కనీస మద్ధతు ధర ఉండదు. వ్యవసాయ సబ్సీడీలు ఉండవు. సేంద్రీయ ఏరువుల పేరుతో ఎరువులకు సబ్సిడీలు తీసేస్తారు. ఆహార కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆహార ఆకలి సూచిలో 140 దేశాలలో మనది 105 దేశంగా ఉంది. ఈ చట్టాల వల్ల మరింత ఆకలి పెంచే అవకాశాలు ఉన్నాయి.బీమా సైతం ఉండదు ఇటువంటి బయంకరమైన విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు ఉన్నాయి. రాబాయే కాలంలో రైతు వ్యతిరేక విధానాలను తిప్పికోట్టే విధంగా ఉద్యమాలు చేయాలని కోరుతున్నాం.

మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్సై

నవతెలంగాణ గట్టు

ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు 2024 - 25 పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశానికి పాఠశాల హెడ్మాస్టర్/ఎంఈఓ - నల్లా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చిన్ననాటి నుండి నేటి వరకు విద్యనభ్యసిస్తూ, వారి మధురానుభూతులను నెమరు వేసుకుంటూ, జీవిత లక్ష్యాలను తెలియజేస్తూ, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించుకున్నారు కార్యక్రమంలోగట్టు మండల ఎస్సై కేటి మల్లేష్ , ప్రధానోపాధ్యాయులు నల్లరెడ్డి ,ఉపాధ్యాయులు నరసింహులు గౌడ్, నరసింహులు, పరశురాం, రమేష్, వెంకటేశులు, మధుసూదన్, వీరేష్, రమేష్, రాముడు, సుజాత, ఆశాబి, సరిత, రాఘవేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.